తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం 16 సెప్టెంబర్ 2025

పేజీలు : 8





## వైద్యం వికటించి చిన్నారి మృతి

**చిలుకూరు, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** వైద్యం వికటించి చిన్నారి మృతి చెందిన ఘటన సోమవారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో చోటు చేసు కుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామంకు చెందిన షేక్ జానిమియా,సఫియా దంపతులకు సుహానా,సాధియాలు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో పెద్ద అమ్మాయి సుహానా(13) నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 8వ తరగతి చదవుతుంది. నాలుగు రోజుల క్రితం ఆమెకు జ్వరం రావడంతో గురుకుల పాఠశాల నుండి బేతవోలు గ్రామంలోని వాళ్ల అమ్మమ్మ మున్నిభేగం ఇంటికి వెళ్ళింది. జ్వరం రావడంతో స్థానికంగా ఉన్న ఆర్.ఎం.పి వద్దకు వెళ్లడంతో ఆర్.ఎం.పి ఇంజక్షన్ వేసిన కొద్ది సేపటికే పిట్స్ వచ్చి ఆమె స్పృహ కోల్పోవడంతో వెంటనే కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై చిలుకూరు ఎస్.ఐ సురేష్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## సూర్యాపేటలో జర్నలిస్టుల నిరసన..

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఖమ్మం జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలోసంఘీభావంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.






## ప్రతి విద్యార్థికి సాంకేతిక విద్య అందాలి

**కోదాడ, సెప్టెంబర్ 15( జనంసాక్షి):** ప్రతి విద్యార్థికి సాంకేతిక విద్య అందాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మండలం గుడిబండలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డి ఎం ఎఫ్ టి నిధులు రూ 20లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రేషన్ దందా చేస్తున్న నాగార్జున బిన్నీ రైస్ మిల్లు సీజ్

**60 బస్తాలు రేషన్ బియ్యం స్వాదీనం**

**అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్**

**మర్రిగూడ, నాంపల్లి,సెప్టెంబర్ 15( జనంసాక్షి)** రేషన్ బియ్యం తో దందా చేస్తే కఠినమైన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాంపల్లి మండలం నర్సింహులు గూడెం రైస్ మిల్లు ఆకస్మికంగా తనిఖీ చేసి 60 బస్తాల ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. రైస్ మిల్లు లో రేషన్ బియ్యం ను నూకలు చేసే దందా చేస్తున్నారని చెప్పారు.గత కొన్ని రోజులుగా రేషన్ బియ్యం సేకరించి దాన్ని నూకలు గా మార్చే అక్రమ వ్యాపారం కు మిల్లు అడ్డాగా మారిందన్నారు. మిల్లు లో ప్రజా పంపిణీ బియ్యం గా అనుమానించదగ్గ సరకు 60 బస్తాలు స్వాదీనం చేసుకున్నట్టు వివరించారు. నాగార్జున బిన్నీ రైస్ మిల్లు ను తాత్కాలికంగా సీజ్ చేస్తున్నట్లు రఘునందన్ స్పష్టం చేశారు. మిల్లులో వద్ద కొనుగోలు తాలుకు వివరాలు ఏవీ లేకపోవడం దస్త్రాలు లేకపోవడం అనుమానాలకు తావినిస్తుందని మిల్లు ను సీజ్ చేశామన్నారు.





## ఆనందోత్సవంగా జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆనందోత్సవంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చదువుకున్న కాలపు స్మృతులను ఒక్కొక్కరు పంచుకుంటూ ఆహ్లాదకర వాతావరణంలో మునిగిపోయారు. సరస్వతి దేవి చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన తో శ్రీకారం చుట్టారు. ఆ రోజుల్లో బోధన చేసిన గురువులను స్మరించు కుంటూ, తమతో చదువుకున్నప్పటికీ అకాల మరణం చెందిన సహచరులు వై. ధర్మేందర్ రెడ్డి, యు. సుదర్శన్ గౌడ్, బి. మల్లేష్ లను స్మరించుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. తరువాత హాజరైన ప్రతి ఒక్కరు ఒకరిని ఒకరు శాలువాలతో సత్కరించుకోవడం విశేషం. స్నేహభావం, ఆనందంతో సాగి పూర్వ విద్యార్థుల మధ్య మధురానుభూతులను మిగిల్చింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట సెప్టెంబర్ 15,(జనంసాక్షి):**



అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా విధానం విద్యా వసతులు ఉపాధ్యాయుల పనితీరు మధ్యాహ్న భోజనం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి నాణ్యమైన విద్య అందించి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు విద్యార్థుల విషయంలో చిన్నపాటి అలసత్వం కూడా వహించరాదని సిబ్బందిని ఆదేశించారు పాఠశాలలో ఉన్న చిన్నపాటి లోపాలను వెంటనే సరిచేసేలా సంబంధిత అధికారులకు సూచించారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందుకోసం ఎప్పటికప్పుడు తన పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.

# రానున్న స్థానిక ఎన్నికలలో మా పెన్షన్ దారుల సత్తా ఏమిటో చూపిస్తాం



### రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించిన చేయూత పెన్షన్ దారులు

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పందుల అంజయ్య



**మునుగోడు సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో మా పెన్షన్ దారుల సత్తా ఏమిటో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చవి చూపిస్తామని,మహా జననేత వృద్ధుల వితంతుల,ఒంటరి మహిళల, గీత కార్మికులు,చేనేత కార్మికులు, వికలాంగుల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు అర్హులై ఇప్పటివరకు పెన్షన్ రానటువంటి నూతన పెన్షన్ దారులకు వెంటనే కొత్త పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు పందుల అంజయ్య ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి నేలపట్ల నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటను మరిచిపోయి వికలాంగ,వృద్ధుల,వితంతువుల పెన్షన్ పెంచకుండా అవమానపరిచి ఓపికను పరీక్షిస్తున్నాడని,పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవై ఒక్క నెలలుగా పెన్షన్ పెంచకపోవడం వల్ల ఒక్కొక్కరికి 40,000 రూపాయల నష్టం జరిగిందని తెలియజేశారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ఉద్యమంలో ప్రతి గ్రామంలో ఉన్నటువంటి అర్హులైన పెన్షన్ రాని పెన్షన్ దారులు, పెన్షన్ 2000 వస్తున్నటువంటి వృద్ధులు వితంతువులు వికలాంగులు,ఒంటరి మహిళలు,గీత,చేనేత,బీడీ కార్మికులు ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వానికికి చెమటలు పట్టించే విధంగా చైతన్యవంతం కావాలని తెలియజేశారు. మందకృష్ణ మాదిగ మీకోసం శ్రమించి పెన్షన్లు ప్రభుత్వం పెంచేంతవరకు మీ అందరి కోసం పోరాటం చేసి సాధిస్తాడని తెలియజేసారు. కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉన్న ఎమ్మార్పీఎస్ వికలాంగుల నాయకులందరూ కూడా మీకు అండగా ఉంటారు కావున మీరందరూ ప్రతి ఉద్యమంలో పాల్గొనాలనీ,రాష్ట్రంలో చేయూత పెన్షన్ దారులు 50 లక్షల మంది ఉన్నారు కనుక ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 50 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి పెన్షన్ పెంచకుండా మోసం చేస్తున్న ప్రభుత్వానికి చెమటలు పట్టించే విధంగా బుద్ధి చెప్తాడని తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగక ముందే వృద్ధుల వితంతువుల, వికలాంగుల పెన్షన్లను పెంచాలి,కొత్త పెన్షన్లను వెంబడే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు కచ్చితంగా బుద్ధి చెప్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ విజయ్ భాస్కర్,బోయపర్తి యాదయ్య,పందుల లక్ష్మణ్ మాదిగ,విహెచ్పిఎస్ నాయకులు పరమేష్ దొమ్మాటి సత్యనారాయణ వృద్ధులు వితంతువులు వికలాంగులు చేనేత కార్మికులు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అందరి అభిమానమును చురగొన్నవాడు దండ భాస్కర్

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పాత్రికేయవృత్తిలో ఉంటూ అందరి మన్ననలను పొందిన వ్యక్తి దండ భాస్కర్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన దండ భాస్కర్ సంస్మరణ సభను మిర్యాలగూడలోని ఏఆర్బి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా సిటీ కేబుల్ వాక్యతగా టీవీ 5 లో రిపోర్టర్ గా పనిచేస్తూ ప్రతి ఒక్కరితో కలివిడిగా దండ భాస్కర్ ఉండేవాడు అన్నారు. చిన్న వయసులోనే దండా బాస్కర్ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకుల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, స్కైలాబ్ నాయక్ తదితరులున్నారు.



### బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 02 వరకు

# సేవాపక్ష కార్యక్రమాలు

**నేరేడుచర్ల (జనంసాక్షి):** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నేరేడుచర్ల పట్టణ స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి అవగాహన కొరకు సేవాపక్ష పట్టణ కార్యశాల కార్యక్రమం సందర్భంగా బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులను స్మరించుకోవాలని,మోదీ పుట్టిన రోజు సందర్భంగా సేవా పక్ష కార్యక్రమాల గురించి మున్సిపాలిటీలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02 మధ్య ప్రజలకు ఉపయోగపడే రక్తదాన కార్యక్రమం,స్వచ్ఛభారత్ లో భాగం గా గుడి,బడి శుభ్రత కార్యక్రమం,పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమం,మొక్కలు నాటి దీన్ దయాళ్ జీ కి నివాళులు అర్పించడం వంటి అంశాల మీద సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ సేవాపక్ష టౌన్ కన్వీనర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, ప్రోగ్రామ్ ఇన్చార్జి తాళ్ళ నరేందర్ రెడ్డి,కో కన్వీనర్లు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,బుస్సా విమల,కృష్ణవేణి, సీనియర్ నాయకులు ఉరిమళ్ళ రామ్మూర్తి, నెమ్మాజు శ్రీరాములు,కాంపల్లి నారాయణ రెడ్డి, కె.నర్సిరెడ్డి ఆఫీస్ ఇంచార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎంపీ రఘువీర్ రెడ్డి

**హాలియా సెప్టెంబర్ 15 జనంసాక్షి**

హాలియా కు చెందిన తిరుపతయ్య దశదినకర్మకు ఎంపీ రఘువీర్ రెడ్డి సోమవారం నాడు తిరుపతి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుపతి య కుటుంబానికి అండగా ఉంటానన్నారు ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వెంపటి శ్రీను రాజా రమేష్ రావుల శ్రీనివాసు బూడిద గోవిందు తదితరులు పాల్గొన్నారు



### రజాకార్లను తరిమి కొట్టిన

# చరిత్ర కమ్యూనిస్టులదే

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 15(జనంసాక్షి)**

తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబును రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుల వల్లే దున్నే వాడికి భూమి దక్కడంతో పాటు వెట్టిచాకిరి విముక్తి కలిగిందని, వేలాది గ్రామాలు నిజాం కబంధహస్తాల నుండి విముక్తి చెందాయని, సాయుధ పోరాటంలో 4500 కమ్యూనిస్టులు అమరులయ్యారని వారి చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు కమ్యూనిస్టులంతా కృషి చేయాలని, తెలంగాణ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం నిబద్ధత త్యాగనిరతి ప్రజలందరికీ ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని, రాచరికనికి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నేడు మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని దీనిని మేధావులంతా తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరు వెంకటేష్, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి,కుంటి పాపయ్య, సింగపంగ బుచ్చయ్య,పాపగల శంకరయ్య,బెదరకోట యాదయ్య, కేతరాజు శేఖర్ , యాదగిరి, రమేష్ , శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.





### నాలుగు జ్యోతిర్లింగాలు, షిర్డీ యాత్రకు

# స్పెషల్ బస్ సర్వీస్

### ఈ నెల 23న సూర్యాపేట నుండి ప్రారంభం

### కరపత్రాలను ఆవిష్కరించిన సూర్యాపేట డీఎం జి.లక్ష్మీనారాయణ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

ఈ నెల 23న టీజీఎస్ ఆర్టీసీ సూర్యాపేట డిపో నుండి మహారాష్ట్రలోని నాలుగు జ్యోతిర్లింగాలు, షిర్డీ యాత్రకు స్పెషల్ బస్ సర్వీస్ ను నడుపనున్నట్లు సూర్యాపేట డిపో మేనేజర్ జి.లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎం కార్యాలయంలో యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ యాత్రలో భాగంగా బాసర సరస్వతీ దేవాలయం, నాందేడ్ సిక్కు స్వర్ణ దేవాలయం, పర్లి వైద్యనాథ్ జ్యోతిర్లింగం, ఎల్లోరా గుహలు, ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం, శని సింగనాపూర్ శనీశ్వర దేవాలయం, షిరిడి సాయిబాబా టెంపుల్, నాసిక్ పంచవటి, కాళారం మందిర్, త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం, భీమశంకేశ్వర జ్యోతిర్లింగం, పండరీపురం పాండురంగ విఠలాస్వామి దేవాలయం, తుల్జాపూర్ తుల్జా భవాని శక్తిపీఠం దర్శించవచ్చని తెలిపారు. ఐదు రోజులపాటు కొనసాగనున్న ఈ యాత్రకు ఈ నెల 23న రాత్రి 9 గంటలకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్ ప్రారంభమై తిరిగి ఈనెల 28న రాత్రి 9 గంటలకు సూర్యాపేట చేరుకుంటుందని తెలిపారు. పెద్దలకు రూ.6 వేలు, చిన్న పిల్లలకు రూ.4వేలు ఛార్జీ అని, అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ముందస్తుగా డబ్బులు చెల్లించి సీటు రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్స్ 9959226306, 7989225791, 9948303712, 9951613278 లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బి.సైదులు, డిప్యూటీ సూపరింటెండెంట్(పి) రమశ్రీ, డిప్యూటీ సూపరింటెండెంట్(ఎఫ్) ధనమ్మ, యాత్ర ప్రోగ్రాం ఇన్చార్జ్ రవికుమార్, ఏకాంబరం, అబ్దుల్ ఘనీ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ



**భువనగిరి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ ను ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది. రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ700 సర్వే నెంబర్లు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి 20 ఏళ్లు గడుస్తున్న అధికారులు కానీ పాలకులు గాని పట్టించుకోవడం లేదు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఈ పోరాట ఆగదని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ అన్నారు రెండు నెలల క్రితం 700 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకుంటే అధికారులు నెల రోజులు టైం అడిగి మూడు నెలలు గడుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్ ను ముట్టడి చేయడం జరిగింది. తహసిల్దారి ఈరోజు మాట్లాడుతూ వారం రోజులలో సర్వేను పూర్తిచేస్తే పై అధికారులకు ఇస్తామని ఎమ్మార్వో హామీ ఇవ్వడం జరిగింది.హామీతో ముట్టడిని విరమింప చేయడం జరిగింది. లేనిపక్షంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని ఆమె అన్నారు. భువనగిరి పట్టణంలో సుమారు అయిదారువేల మందికి ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటున్నారు ఇంటిలో ఎవరైనా మరణిస్తే ఇంటి యజమానులు ఇంటి ముందట వేయకుండా శవాన్ని ఊరు అవుతల చెట్ల కింద ఉంచి దహన సంస్కారాలు చేస్తున్నారు పాలకులు గానీ అధికారులు గానీ ఈ దీనమైన పరిస్థితిని గమనించి వెంటనే వారికి స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా హుస్నాబాద్ బస్వాపురం కాలనీలో ప్రభుత్వము అక్కడ కొంతమందికి ఇల్లు కేటాయించడం జరిగింది ఇండ్లు కట్టుకున్న సమయంలో రైతులు వచ్చి ఇది మా భూమి అని పునాదులు తీయకుండా మధ్యననే ఆపివేయడం దానివలన అనేకమంది నష్టపోయినారు 649లో గతంలో 470 మందికి పట్టాలి ఇవ్వడం జరిగింది సిపిఎం పోరాట ఫలితంగా పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన వారందరూ చాలా సంవత్సరాలు అయినది వారి సర్టిఫికెట్లను డబ్బాలలో వెయ్యాలని ఆరోజు ఆర్డిఓ ప్రకటించడం జరిగింది. అందులో కొంతమంది మాత్రమే వేయడం జరిగింది. వారికి జాగాలు 75 గజాలు చొప్పున ఇవ్వడం జరిగింది మిగతావారు వారికి తెలియక సర్టిఫికెట్లను డబ్బాలలో వేయలేదు వారు కూడా వందల సంఖ్యలో ఉన్నారు 700 సర్వే నెంబర్లు పట్టా సర్టిఫికెట్ వచ్చినవా వారికి 107 లో గతంలో ఇళ్లస్థలాలు కేటాయించిన వారికి 649లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన వారందరికీ 700 సర్వే నెంబర్ సుమారు 14 ఎకరాల స్థలం ఉన్నదని తెలిసినది ఆ స్థలమును ఒక కాలనీగా ఏర్పాటు చేసి లేఅవుట్ ఏర్పాటు చేసి పేద ప్రజలందరికీ స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుంది ఇప్పటికైనా అధికారులు కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో గారు మరియు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని ఇండ్ల జాగా చూపించి వారికి ఐదు లక్షల రూపాయలు కేటాయించి ఇల్లు నిర్మాణం చేపట్టాలని గుడిసెల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు,కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ నాయకులు బర్ల వెంకటేష్, వలదాస్ అంజయ్య, దండుగిరి ఈర్ల రాహుల్, కొత్త లలిత,మాటూరి కవిత, కొత్త లక్ష్మయ్య,నరాల నరసింహ,గుడిసెల పోరాట నాయకులు దొడ్డి శంకర్, పిట్టల చంద్రశేఖర్, కృష్ణవేణి కన్నబోయినా అరుణ, గుండె గళ్ళ భారతమ్మ, కళావతి స్వరూప ,వరమ్మ,వెంకటమ్మ,తులసి, వల్దాసు జంగమ్మ,గుండె గళ్ళ భారతమ్మ, మంజుల, లక్ష్మి,సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాటంలో రాజిరెడ్డి పోషించిన పాత్ర అమోఘం

## వెంపటి లో దాయం రాజిరెడ్డి కి ఘనంగా జోహార్లు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 15,(జనంసాక్షి):**
తెలంగాణ సాయుధ పోరాటంలో థాయం రాజిరెడ్డి పోషించిన పాత్ర అమోఘమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెల్లంల యాదగిరి అన్నారు సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ గాయం రాజిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింస వెట్టి చాకిరి, అణచివేత నుండి పుట్టిన చైతన్యమే తెలంగాణ సాయుధ పోరాటం అని అన్నారు.రైతాంగ సాయుధ పోరాటంలో రాజిరెడ్డి పాత్ర గొప్పదన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం తమ ప్రాణాలు అర్పించి పోరాటం కొనసాగించారన్నారు. రజాకార్ల అరాచకాలతో చితికిపోయిన బతుకులన్నీ కమ్యూనిస్టు నాయకుల పిలుపుతో బంధూకులు పట్టి ముందుకు కదిలారాన్నారు. పలుగు, పారా, కారం, రోకలి బరిసె లు ఇలా ఏది దొరికితే అది పట్టుకొని ఆడ, మగ అనే తేడా లేకుండా అంతా సాయుధు లై పోరాటాలు చేశారన్నారు. నిజాం పోలీసులకు రాజాకారులకు కమ్యూనిస్టులు, ఉద్యమకారులు చమటలు పట్టించారని తెలిపారు.రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని శ్రేణులకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాజిరెడ్డి మనుమరాలు ఝాన్సీ రాజిరెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారం సిపిఐ మండల కార్యదర్శి పున్నయ్య, ఫయాజ్, కోట రామస్వామి, సాయిలు, ఎనగందుల మల్లేష్ నేత, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ధర్నా



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు మరియు కొత్తగా పెన్షన్ పొందాల్సిన అర్హులు పాల్గొన్నారు. వీరందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి సందెల శ్రీనివాస్ మాదిగ, విహెచ్పిఎస్ మండల ఇంచార్జి మల్యాల మధు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బస్వయ్య, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు ఏర్పుల శివయ్య, మండల ఇంచార్జి సందెల శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీని వాయిదా వేయకుండా వెంటనే అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూలూర్ మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు మాదిగ, జలల్పూర్ మాజీ సర్పంచ్ శాపాక బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోతులారం యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మీసాల నర్సింహా మాదిగ, ఎమ్మార్పీఎస్ జూలూర్ గ్రామశాఖ అధ్యక్షులు ముతాపురం రాములు మాదిగ, జూలూర్ ఎమ్మెస్ఎఫ్ గ్రామశాఖ అధ్యక్షులు బొచ్చు అనిల్ కుమార్ మాదిగ, గౌడ సంఘం మండల నాయకులు కాసుల సత్యనారాయణ గౌడ్, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కొడిసేలా వెంకటేష్ మాదిగ, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాధికారం సాధించుటలో మున్నూరు కాపులు

# ఐక్యతతో సంఘటితం కావాలి

### మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్

**తుంగతుర్తి సెప్టెంబర్ 15, (జనంసాక్షి):** బహుజన రాజ్యాధికార సాధనలో మున్నూరు కాపులు ఐక్యతతో సంఘటితం కావాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ అన్నారు సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాజుల మహేందర్ పటేల్ కుమారునికి ఆపరేషన్ కావడంతో అతనిని పరామర్శిం చిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్నూరు కాపులు ఐక్యతతో పాటు సంఘటితమై బహుజనులను కలుపుకొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని అన్నారు. మున్నూరు కాపు కుల గణన లో మున్నూరు కాపుల శాతం తగ్గింది అంటూ దానిని సవరించడానికి మేమెంతో.. మాకంతా..అనే పద్ధతిలో కుల సంఘం ఆధ్వర్యంలో అతి త్వరలో సర్వే చెప్పాడుతామనీ అన్నారు. మున్నూరు కాపు గడప గడపకు సభసత్వం చేపడుతాం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పుట్ట కిషోర్ పటేల్,నియోజకవర్గం కోఆర్డినేటర్ పసునూరి శ్రీనివాస్ పటేల్, ఆర్వపల్లి మండల అధ్యక్షులు చెంచల శ్రీనివాస్ పటేల్, తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ పటేల్, తుంగతుర్తి అధ్యక్షులు ఎల్ల బోయిన బిక్షం, నాయకులు మూర్గండ్ల సోమయ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి: పిడిఎస్‌యు

## పదివేల కోట్లు పెండింగ్

## 15 లక్షల మంది విద్యార్థుల జీవితాలు ఆగం..

**తుంగతుర్తి సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
తెలంగాణ లో పెండింగ్లో ఉన్న 10 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని పిడిఎస్ యు తుంగతుర్తి మండల అధ్యక్షులు భార్గవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా కాలేజీ మేనేజ్మెంట్లను,విద్యార్థులను ఆగం చేసిందని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్కు బ్రాండ్ అంబాసిడర్ అయిన కాంగ్రెస్ పార్టీ కూడా బకాయిలు చెల్లించకుండా వారి జీవితాలతో ఆడుకుంటుందని అన్నారు. కేసీఆర్ చల్లని చెక్కులు ఇచ్చి పరువు తీయగా... సీఎం రేవంత్ రెడ్డి టోకెన్లు ఇచ్చి పైసలు ఇవ్వట్లేదని అన్నారు. అందాల పోటీలకు డబ్బులు ఉన్నాయి కానీ... పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసలు లేవా అని నిలదీశారు.తక్షణమే ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని అన్నారు రేపటి నుండి జరిగే కళాశాలల బంద్ కు పిడి ఎస్ యు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయని యెడల పిడి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలోని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు.



# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

❑ కారేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



**కారేపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెల్పటానికి ప్రయత్నిస్తున్న జర్నలిస్టులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టటంపై సోమవారం జర్నలిస్టులు కారేపల్లిలో నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కొణిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు, లైవ్ టెక్నీషియన్ లను పోలీసులు అడ్డుకొని అక్రమ కేసులు పెట్టడం విచారకరమన్నారు. ప్రజా సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దఌష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అని అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి పాలిక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాదావత్ రాము, సహాయ కార్యదర్శి బానోత్ బాలు, సీనియర్ పాత్రికేయులు ఏపూరి లక్ష్మీనారాయణ, అనంతారపు వెంకటాచారి, తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, కందుల ప్రసాద్, జంగా నరేష్, కేతిమల్ల సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి మండల నూతన మెకానిక్‌ల కమిటీ ఎన్నిక

**కారేపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా సింగరేణి మండల ఎలక్ట్రీషన్లు,మోటార్ మెకానిక్ ల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సింగరేణి కమ్యూనిటి హాల్ లో జరిగిన సమావేశంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ నూతన మండల కమిటీని అధ్యక్షులుగా భోగిళ్ళ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా షేక్ ఖాజావలి, కార్యదర్శిగా కేతిమల్ల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా కుమ్మరి నవ కిషోర్, కోశాధికారిగా వేములపల్లి కృష్ణ ప్రసాద్, ప్రచార కార్యదర్శులుగా కే. పృథ్వీరాజ్, షేక్ మజీద్ పాషా, యాకూబ్ పాషా, సలహా దారులుగా బొందల వెంకటేశ్వర్లు, భూక్య హుస్సేన్, పిట్టల నాగరాజు, %ాఖ%. మీరాల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఎలక్ట్రీషన్లు,మోటార్ సైకిల్ మెకానికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎలక్ట్రీషియన్లు,మోటార్ సైకిల్ మెకానికులు పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్లు పెంచాలి

❑ఎమ్మార్పీఎస్,విహెచ్ పిఎస్, సిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా

❑తాసిల్దార్ సైదులుకి వినతిపత్రం అందజేత..



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి,వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి అరుణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మార్పీఎస్,విహెచ్ పిఎస్, సిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి,ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, వికలాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ.వికలాంగులకు 4 వేల నుండి 6 వేలు,వృద్ధులకు చేయూత పెన్షన్ దారులకు 2 వేల నుండి 4 వేలు ఇస్తామని,హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వాటిని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తా రోకోలు నిర్వహించే సచివాలయాన్ని ముట్టడిస్తామన్నారు.అనంతరం తహసిల్దార్ సైదులు కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎడవల్లి చంద్రయ్య మాదిగ,మిడత పల్లి శ్రీను,మచ్చ శ్రీను, ఇంజమూరి పున్నయ్య,లక్ష్మణరావు,గజగంటి రాము,నాగేశ్వరావు,వేణు,శంకర్, గురవయ్య, సతీష్, కీసర బాబు, లక్ష్మి,వెంకటరమణ,పుష్ప తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**నేరేడుచర్ల (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ అధ్వర్యంలో మేడవరం గ్రామ పంచాయితీలో ఉచిత కంటి వైద్య శిబిరం క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు కీత కనకయ్య, అధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మేడవరం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి కంటి సమస్యలు తెలియ చేయడం జరిగింది,అవసరమైన వారికి లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారి సహకారంతో,ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాదికారి సరి కొప్పుల నాగేశ్వర రావు, సభ్యులు బాల వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి సత్య నారాయణ రెడ్డి ,పాలేపల్లి సత్య నారాయణ, కట్టా కృష్ణా రావు,అరిబండి మధు, కర్లం కొండయ్య రాకేష్, గిరి, బాలకృష్ణ, విజయలక్ష్మి గ్రామస్తులు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం




**మునగాల, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులు కామ్రేడ్ పోటు పుల్లయ్యను శాలువ పూలదండతో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ మండల నాయకులు, శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ రావుల పెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, పార్టీ సభ్యులు ములకలపల్లి సైదులు, ములకలపల్లి నాగరాజు, వల్లెపు చిన్న సైదులు, మామిడి గురుమూర్తి, పేర బోయిన నాగలింగం, రావులపెంట కోటయ్య, లింగయ్య, శ్రీను, రావులపెంట సంధ్య, రాంబాయి, నాగమ్మ, రాజమ్మ, ముంత బిక్షం, గద్దం చంద్రయ్య, సాను భూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన గౌరవం సాధించిన ఆదివాసీ బిడ్డ

### ఎట్టి ప్రియకు బీఈడీలో గోల్డ్ మెడల్



**కారేపల్లి, సెప్టెంబర్15(జనంసాక్షి) :** ఆదివాసి బిడ్డ చదువులో ప్రతిభ కనపర్చి అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. కారేపల్లి మండలం తొడితలగూడెం గ్రామానికి చెందిన ఎట్టి ప్రియ మహాత్మగాంధీ యునివర్శిటీలో బీఈడీ నభ్యసించి దానిలో ఉత్తమ ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించింది. మారుమూల గ్రామంలోని ఆదివాసి కుటుంబానికి చెందిన ఎట్టి ప్రియ కు తండ్రి ఎట్టి రమణ చిన్న తనలోనే మఱతి చెందాడు. అప్పటినుండి తల్లి ఎట్టి కోటేశ్వరి కూలి పని చేసుకుంటూ బిడ్డను చదివించింది. తల్లి కష్టాన్ని వృద్ధా చేయక చదువులలో రానిస్తుంది. ఒకటి నుండి 8వ తరగతి వరకు ఇల్లందు సింగరేణి కాలరీస్ పాఠశాలలో నభ్యసించిన ప్రియ 9,10 తరగతులు గుండాల మండలం కాంచనపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో, ఇంటర్ ఇల్లెందు గిరిజన గురుకుల కళాశాలలో, డిగ్రీ ఖమ్మం జిల్లా తనికెళ్లలోని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో, బీఈడీ నల్గొండలోని డీవిఎం కళాశాలలో (కౌన్సిలింగ్ ద్వారా ప్రభుత్వ కోటా), పోస్ట్ గ్రాడ్యుయేట్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్(హన్మకొండ) లో అభ్యసించింది. బీఈడీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ బంగారు పతకం ప్రకటించటం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు ప్రియను అభినందిస్తున్నారు.

## గుర్రంపోడు మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా వలిశెట్టి మల్లయ్య ఏకగ్రీవ ఎన్నిక



**గుర్రంపోడు సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** గుర్రంపోడు మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా గుర్రంపోడు మండలం చేపూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ వార్డెన్, గెజిట్ హెడ్మాస్టర్, ఎంఏ బీఈడీ ఎల్ ఎల్ బి, వలిశెట్టి మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుర్రంపోడు మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశంలో ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి కే నారాయణ రెడ్డి , వలిశెట్టి మల్లయ్య కు నియామక పత్రం అందజేశారు. అధ్యక్షుడు గా దాసరి యాదయ్య,అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం.కె డేవిడ్, ఉపాధ్యక్షుడిగా తగుల్ల సర్వయ్య, కోశాధికారిగా బుర్ర ఇంద్రారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా కోల ఎల్లమ్మ, సంయుక్త కార్యదర్శిగా మారుపాక రామచంద్రం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కన్నెబోయిన సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా ఎస్ దేవదాసు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.విశ్రాంత ఉపాధ్యాయుడు చింతరెడ్డి ముత్యంరెడ్డిని జిల్లా కౌన్సిలర్ గా ప్రతిపాదించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి వలిశెట్టి మల్లయ్య మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలంలోని విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా ఎన్నికల అధికారి కే నారాయణ రెడ్డికి, మండల విశ్రాంత ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వికలాంగులకు రూ.6000 రూపాయలు అందజేయాలి

**హాలియా, సెప్టెంబర్ 15 జనంసాక్షి:** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చలో ఎంఆర్ వో ఆఫీస్ పిలుపులో భాగంగా నల్గొండ జిల్లా హాలియా మండలం మున్సిపాలిటీ పరిధిలో తహసిల్దార్ కార్యాలయం ముందు వీహెచ్‌పీఎస్ ఎంఆర్ పీఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు రూ,6000 రూపాయలు పెంచాలని అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల పెన్షన్లు రూ 4000 పెంచాలని, అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పోలేని యాదయ్య మాదిగ ఎంఎస్పీ ఉపాధ్యక్షులు హాలియ మండల ఇంచార్జ్ ఉపాధ్యక్షులు గార్లపాటి ప్రసాద్ మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి వీహెచ్‌పీఎస్ పిల్లి బాలకృష్ణ, వడిత్య వాలి, పేరూరి రమణయ్య, కొప్పుల రాజు, తక్కెళ్లపల్లి ఇద్దయ్య , తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

**ఈనెల 25,26న సూర్యాపేట జిల్లా కోదాడలో జరిగే పి. వై. యల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి**

**పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్**



**టేకులపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ఈనెల 25, 26న సూర్యాపేట జిల్లా కోదాడలో జరిగే పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత చెడు దారుల్లో పయనిస్తున్నారని అన్నారు.దేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో మతం ముసుగులో ప్రజల పైన నిర్బంధం కొనసాగిస్తూ, ప్రగతిశీల శక్తులపైన ఉక్కుపాదం మోపుతుంద న్నారు. వీటి పైన యువత పరిశీలన చేయాలని, అధ్యయనం చేయాలని, చైతన్యం పొందడం కోసం శిక్షణ తరగతులను ఈనెల 25. 26 రెండు రోజులపాటు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో యువత, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువకులకు అనేక హామీలు ఇచ్చిందని ఇప్పుడు అమలు చేయటంలో విపల మైందని ఆరోపించారు. ఇప్పటి కైన ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నాం. ఈ రెండు రోజులు జరిగే క్లాసులలో నిర్మాణం పని విధానం అనే క్లాస్ ను పి వై ఎల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు ఐలయ్య,లిప్రస్తుత రాజకీయ పరిస్థితులులి న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, భారతవిప్లవోద్యమం లో యువకుల పాత్రలి న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,లిమతం పాసిజంలి విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య,లినిరుద్యోగం యువకుల పాత్రగౌని ఐలయ్య న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు వివరిస్తారని, ఈ క్లాసులకు అధిక సంఖ్యలో యువకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కొడేం రవి,తోటకూరి సతీష్, భూక్య లక్ష్మణ్, పూనెం సమ్మయ్య, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి మార్కెట్లో సమావేశం



**ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 15(జనంసాక్షి)** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని మద్దులపల్లి మార్కెట్లో చాంబర్ఆఫ్ కామర్స్, అన్ని శాఖల అధికారులు, పాలకవర్గంతో చైర్మన్ బైరు హరినాధ్ బాబు అధ్యక్షతన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ నడవడంలో కావాల్సిన సలహాలు, సూచనలు వారిని అడిగి తెలుసుకున్నారు. దీనిపై చాంబర్ ఆఫ్కమర్స్ తరుపు నుంచి ఎగుమతి, దిగుమతి వ్యాపారులు మాట్లాడారు...బ్యాంక్, రహదారులు, కొనుగోలు సరుకు ఉంచేందుకు కోల్డ్ స్టోరేజ్ లు, వ్యాపారుల కోసం షాప్లతో పాటు మార్కెట్కు అవసరమైన అన్ని సౌలతులను కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ్ బాబు, డైరెక్టర్లు కన్నేటి జ్యోతి, తేజావత్ పంతుల్ నాయక్, వంగూరి రవి, సతీష్, చాంబార్ ఆప్ కామర్స్ అధ్యక్ష-కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో మౌలిక వసతులపై వినతి : చుక్కపల్లి బాలాజీ



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల తహసిల్దార్ కార్యాలయం లో సోమవారం తొలిసారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్థానిక మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మౌలిక వసతులపై డిప్యూటీ తహసిల్దార్ కు మండల బిజెపి నాయకులు చుక్కపల్లి బాలాజీ వినతి పత్రం అందజేశారు. సారపాక గ్రామ పరిధిలో సైడ్ కాలువలు, అపరిశుభ్రతతో చెత్త చెదారం విస్తరించి, నీరు ఇండ్ల మధ్యన నిల్వ ఉండి విపరీతమైన దోమలతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి గౌసుద్దీన్ ఆర్థికసాయం



**కారేపల్లి, సెప్టెంబర్15(జనంసాక్షి) :** అనారోగ్యంతో మృతి చెందిన కారేపల్లి ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ ఆర్థిక సాయం అందించారు. సోమవారం సర్వేశ్వరరావు సంస్మరణ కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమానికి హాజరైన గౌసుద్దీన్ సర్వేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతునికి కుటుంబానికి రూ.5వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యంను అందజేశారు. ఈ సందర్బంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తన వంతు సాయం చేస్తున్నట్లు తెలిపారు. సాయం అందించిన గౌసుద్దీన్కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, తురక రాంబాబు, తురక నారాయణ, తురక రవి, తురక కోటి, బర్మావత్ కోటి, కుర్ర శ్రీనివాసరావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గెల్లి అప్పారావు, అరుణ మృతి చాలా బాధాకరం

**○పలువురు నాయకులను పరామర్శించిన సైదిరెడ్డి**

**○మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి**



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** హుజూర్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గెల్లి అర్చన రవి తల్లిదండ్రులు అయిన గెల్లి అప్పారావుఅరుణ అకా ల మృతి తీవ్ర మనో వేదనకు గురి చేసిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పారావు గొప్ప మనసున్న వ్యక్తి అని, సమాజ అభివృద్ధి కి, వర్తక సంఘంఅభివృద్ధికి తనవంతుగా సహాయసహకారాలు అందించారని అన్నారు. గెల్లి రవి అర్చన ను పరామర్శించి వారి తల్లిదండ్రుల ఆత్మలకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అనంతరం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మహిళా నాయకురాలు దొంతిరెడ్డి పద్మ భర్త దొంతిరెడ్డి రాంరెడ్డి అనారోగ్యంతో నిన్న మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. బి.ఆర్ ఎస్.వి కార్మిక విభాగం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ గుండెకు శస్త్ర చికిత్స చేసుకున్న సందర్భంగా వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 20% బోనస్ చెల్లించాలి

**ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్**



**టేకులపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** సింగరేణిలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు లాభాలలో 20% వాటా ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. అదేవిధంగా కేఓసి ఎల్ ఎస్ ఎన్ ఓ బి లో విధులు నిర్వహిస్తున్న ఓబి కార్మికుల 14 నెలల పిఎఫ్ డబ్బులను కార్మికుల ఎకౌంట్లో తక్షణమే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని, పిఎఫ్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. సోమవారం బోడ మంచ అధ్యక్షతన జరిగిన ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి లాభాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఎంతో ఉందని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన 5 వేలు స్థానంలో లాభాలలో ఇరవై శాతం బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని సంక్షేమ బోర్డు ద్వారా నిధులను భవన నిర్మాణ కార్మికులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల లబ్ధిదారులకు చెల్లించే నిధులను అవకతవకలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అధికారులు భవన నిర్మాణ కార్మికులకు వారి నిధులను వారికే కేటాయించాలని, లేనియెడల ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. మండలంలో అనేక గ్రామపంచాయ తీలలో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రాత్రిపూట పాములు, తేళ్లు ఇతర విషయ పురుగులు సంచారం ఎక్కువ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు ఏరియా ఉపాధ్యక్షులు మేకల వినోద్, మూడు బిచ్చు. కానుగుల వెంకన్న, మధు, బావుసింగ్, రామారావు, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ భారత నిర్మాణానికి ఇంజనీర్లే ఆధారం

### ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు




**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో సెప్టెంబర్ 15న ఇంజనీర్ల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. భారత రత్న, విఖ్యాత ఇంజనీరు మొక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా జరిపారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తారు. మహానీయుడు మొక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ప్రతి విద్యార్థికి మార్గదర్శకం కావాలని, ఆయన చూపిన క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం, నిబద్ధత ప్రతి ఇంజనీరుకు ఆదర్శం కావాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలి అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది కేవలం చదువు మాత్రమే కాదు, సమాజ అభివృద్ధికి ఉపయోగపడే శక్తి, మహానీయుడు విశ్వేశ్వరయ్య చూపిన దారిలో నడుస్తూ, ప్రతి విద్యార్థి నూతన ఆలోచనలతో, సాంకేతిక పరిజ్ఞానంతో దేశానికి సేవ చేయాలని, క్రమశిక్షణ, సృజనాత్మకత, పట్టుదలతో ముందుకు సాగితే మాత్రమే నిజమైన ఇంజనీరు అవుతారని తెలిపారు.అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతలను కూడా స్వీకరించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఐడియా ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహించారు, ఈ పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పింఛన్లు పెంచాలని విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



**టేకులపల్లి, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో పెంచుతామన్న పింఛన్ల హామీని వెంటనే నెరవేర్చాలని, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు పెన్షన్ పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు తహసిల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా సోమవారం టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కో ఇన్చార్జ్ మచ్చ ఏడుకొండలు మాదిగ మాట్లాడుతూ నాటి పీసీసీ అధ్యక్షుడు నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2023 లో ఎన్నికల మేనిఫెస్టో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగులకు 4 వేల రూపాయలను 6 వేల రూపాయలు చేస్తానని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల 2 వేల రూపాయలను నాలుగు వేల రూపాయలుగా ప్రభుత్వం ఏర్పడగానే పెంచుతామని ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి 12 వేల రూపాయలు ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టో పెట్టి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వారికి పెంచుతానన్నా ముఖ్యమంత్రి పెంచితే ఒక్కొక్క పెన్షన్ దారుడికి పెన్షన్ పెంచితే ఈ 20 నెలల 40000 రూపాయలు లబ్ది పొందేవారని, పెంచకపోవడం వల్ల ఒక్కొక్క లబ్ధిదారుడు 40 వేల రూపాయలు నష్టపోవడం జరిగిందన్నారు. వీరికి పెంచుతానన్నా డబ్బుని పెంచకుండా వీరి డబ్బుని రైతుబంధు కింద 20 వేల కోట్లు జమ చేయడం జరిగిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచుతానన్న పెన్షన్ పెంచకపోయినా ప్రతిపక్ష పార్టీ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం అంటే దొర పటేలు ఒక తాను ముక్కలేనని వీరికి ముఖ్యమంత్రి సీటు మీద ఆకాంక్ష తప్ప పెన్షన్ దారులు అణగారిన వర్గాల ప్రజల మీద వీరికి ప్రేమ లేదనడానికి రెడ్డి పటేల్ వెలమ దొర ఇద్దరు ఉన్నత వర్గాల నుంచి వచ్చిన వ్యక్తులే కనుక వీరికి పేదల బాధలు అర్థం కాదన్నారు. వీరి వైఖరి ఇలాగనే కొనసాగితే భవిష్యత్తు ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు బోడ అమ్మి, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు వాంకుడోత్ కృష్ణ, విహెచ్పి ఎస్ మండల అధ్యక్షుడు జనక ఇస్తార్ మాదిగ, పోలెపొంగు వెంకటేశ్వర్లు మాదిగ, కుక్క మూడు శంకర్ మాదిగ, మంతెన ఏడుకొండలు మాదిగ, ఎనగంటి విజయసాగర్ మాదిగ, నారపోగు దేవేందర్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు బా నోత్ బిక్కులాల్ నాయక్, వాంకుడోత్ అనూష, బుక్య రమేష్, కీసరి నరసింహారావు, తేజావత్ రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లంకసాగర్ పి హెచ్ సి వైద్యాధికారి ఆధ్వర్యంలో

## కేజీబీవీలో ఆరోగ్య శిబిరం



**పెనుబల్లి, సెప్టెంబర్15( జనంసాక్షి)** పెనుబల్లి మండలంలంకసాగర్ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలోసోమవారం ఏ ఏ ఎం లింగగూడెం పరిధిలోని కేజీబీవీ ఉప్పలచిలుక హాస్టల్ లో ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది,ఈ సందర్భంగామెడికల్ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ హాస్టల్‌లోని విద్యార్థు లందరికీ ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించి, సమయానుకూల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, విద్యార్థు లకు అందించే ఆహార పదార్థాలు, కిచెన్ రూమ్‌లను పరిశీలించి, పరిసరాలా పరిశుభ్రత పాటించి శు భ్రమైన ఆహారం అందించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. శిబిరంలో జ్వరం ఉన్న విద్యార్థుల రక్త నమూ నాలు సేకరించి మందులు అందిం చారు, సాధారణ జలుబు, దగ్గు కేసు లకు ఔషధాలు పంపిణీ చేశారు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పి స్తూ, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా వంటి జ్వరా లు వచ్చే అవకాశముందని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా, హాస్టల్‌లో ఆటల సమయం లో గాజు ముక్కలు లేదా పెంకులతో గాయాలు అయిన వెంటనే టి టి ఇం జెక్షన్ చేయించుకోవాలని సూచించి, ఇద్దరు బాలికలకు టి టి ఇంజెక్షన్లు వేశారు,వ్యక్తిగత పరిశుభ్రతపాటిం చాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ బి. నాగేశ్వర రావు, ఎం ఎల్ హెచ్ పి లు కవిత, అశోక్, ఆరోగ్య కార్యకర్త కల్పన, హెస్ట ల్ ఎస్ ఓ వెంకటరమణ, ఏ ఎన్ ఎం సునీతా, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



స్నేహితుని కుటుంబానికి

## చేయూత

**కారేపల్లి, సెప్టెంబర్15(జనంసాక్షి) :** అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితునికి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు సోమవారం చేయూత నందించింది. కారేపల్లికి చెందిన తురక సర్వేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందాడు. 2000-01లో సర్వేశ్వరరావుతో కలిసి కారేపల్లిలో పదోతరగతి చదివిన మిత్రులు విషయం తెలుసుకొని వాట్సాప్ వేదికగా నగదును సేకరించి రూ.14600 లను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా సర్వేశ్వరరావుతో తమకు ఉన్న అనుబంధాన్ని స్నేహితులు గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో మిత్రులు జిట్టబోయిన శ్రీనివాసరావు, పెద్దమ్మ మల్లేష్, కేలోతు నరేష్, జూపల్లి వెంకటరమణ, షరీఫ్, జంగా మధు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

✧ తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

✧ తహసిల్దార్ కు ఎమ్మార్పీఎస్ వినతి

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆసరా పెన్షన్ దారులు బూర్గంపహాడ్ మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం ముట్టడించి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తాసిల్దార్ కార్యాలయం ముట్టడించినట్లు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ దారులకు ఇచ్చే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇంతవరకు అమలు చేయలేదని, ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వారికి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ మండల నాయకులు చింతల దుర్గాప్రసాద్, బోడా అర్జీ, చలమల కొండయ్య, బూరం శివ, బోయల్ల రమణయ్య, కొండపర్తి అభిరామ్, బూరం పుష్పవతి, కేసుపాక పుల్లమ్మ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య, చింతల పుల్లయ్య, చింతల రాజు, ఎంఆర్పిఎస్ నాయకులు రావులపల్లి ఈశ్వరయ్య, కొమ్ము పాపయ్య వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

## అసభ్యకరంగా మహిళ తో ప్రవర్తించిన ల్యాబ్ టెక్నీషియన్ - కేసు నమోదు చేసిన పోలీసులు



**భద్రాచలం సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – భద్రాచలం పట్టణంలోని శ్రీనివాస నర్సింగ్ హోమ్ ప్రైవేట్ వైద్యశాలలో ఆదివారం రాత్రి, వైద్య చికిత్స కోసం ఒరిస్సా రాష్ట్రం నుంచి మహిళ వచ్చింది. డాక్టర్ ఆ మహిళకు ఎక్సరే తీయించుకోవాల్సిందిగా సూచించడంతో ల్యాబ్ లోకి వెళ్ళింది. ల్యాబ్ టెక్నీషియన్ శివకుమార్ అనే వ్యక్తి మద్యం సేవించి సదరు మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే శివకుమార్ ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు తెలిపారు. గతంలో కూడా భద్రాచలంలోని వైద్యశాలలపై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ వైద్యారోగ్య శాఖ అధికారులు సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వలన, ఇలా వరుస సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మార్క్సిస్ట్ సైద్ధాంతిక నిబద్ధతకు నిదర్శనం నర్రా రమేష్

○ వ్యక్తి గత జీవితం కన్నా పార్టీ నే మిన్నగా భావించిన నేత

○ ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

○ సంస్మరణ సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్





**ఖమ్మం, (జనంసాక్షి) :**
మార్క్సిజం సైద్ధాంతిక నిబద్ధత తో జీవితాంతం పనిచేసిన నేత నర్రా రమేష్ అని, వ్యక్తి గత జీవితం కన్నా పార్టీ ప్రయోజనాలకే పెద్దపీట వేశారని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ సంస్మరణ సభ ఆదివారం ఖమ్మంలోని మంచికంటి భవన్ లో ఆ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు పోతినేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి,యువజన,ప్రజా నాట్యమండలి లో ఏ రంగంలో ఉన్నా, ఏ బాధ్యత లో ఉన్నా చివరి వరకు ఓపికగా ఉండి ఫలితాన్ని సాధించే వారని అన్నారు. ఆనాడు దేశంలో విచ్ఛిన్నకర ఉద్యమాలు వచ్చినప్పుడు వాటికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువజనులను సమీకరించడంతో పాటు ఎస్.ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ ల బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆనాడు జిల్లాలో డీ వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 2800 వయోజన విద్యా పాఠశాలలు నిర్వహించడం లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఖమ్మం ఉద్యమాల్లో ప్రతీ దానిలో తన పాత్ర ఉందని అన్నారు. ఆనాడు ఖమ్మం మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి ఛైర్మన్ స్థానాన్ని గెలుపొందటం లో ఎంతో కృషి చేశారని చెప్పారు. పార్టీ ఏది నిర్ణయిస్తే దానికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి నర్రా రమేష్ అని తెలిపారు.

కౌన్సిలర్ గా ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం దేశం లో చోటు చేసుకుంటున్న మార్పులు, పరిణామాల నేపథ్యంలో నర్రా రమేష్ లాంటి వ్యక్తులు పార్టీ కి అవసరమని, నిబద్ధత కలిగిన నేత మరణించడం పార్టీకి తీరని లోటు, ఆయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిల్లుపునిచ్చారు.

### ఉద్యమంలో బహుముఖ పాత్ర పోషించిన వ్యక్తి నర్రా రమేష్

**సీపీయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

మార్క్సిస్టు ఉద్యమాల్లో బహుముఖ పాత్ర పోషించిన వ్యక్తి నర్రా రమేష్ అని సీపీయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పార్టీ నాయకుడిగా కార్యకర్తలను తయారు చేయడం లో, స్టడీ సర్కిల్ లు, క్లాసులు బోధించడంలో మంచి దిట్ట అని అన్నారు. రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా పనిచేసినా ఎటువంటి ఆరోపణలు లేకుండా ప్రజల సమస్యల పరిష్కారానికే పని చేశారన్నారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఓటమిలకు కుంగ కుండా , గెలుపు లకు పొంగకుండా చివరివరకు మార్క్సిస్టు గానే ఉన్న గొప్ప నాయకుడని అన్నారు. అటువంటి రమేష్ ను ఆదర్శం గా తీసుకొని నేటి తరం పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారతి, బండి రమేష్, బండి పద్మ, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనువాసు రావు, సుబ్బారావు , ఎంఏ జబ్బర్, షేక్ మీరా సాహిబ్, దొంగల తిరుపతిరావు, నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనువాసురావు, నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, జీడిమెట్ల వెంకన్న బాబు, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన , యర్రా గోపి, బండారు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.





# మణుగూరు ప్రజావాణి కి 51 వినతులు

❑ అత్యధికంగా పింఛన్ కోసం 34 దరఖాస్తులు

❑ సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ అధికారులకు ఆదేశాలు

**మణుగూరు, సెప్టెంబర్ 15 జనంసాక్షి):**
మణుగూరు మండలంలో నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు, వినతులు అత్యధికంగా వచ్చాయి. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆర్జీలను తహసిల్దార్ అద్దంకి నరేష్ స్వీకరించారు. ఇవాళ 51 వినతులు వచ్చాయి ఇందులో ఎక్కువగా పింఛన్ గురించి సుమారు 34 దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇండ్ల కోసం భూభారతి, స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తదితర అంశాల గురించి దరఖాస్తు వచ్చాయని తెలిపారు. గత వారం కంటే ఈ వారం ఎక్కువ ఆర్జీలు వచ్చాయని తెలిపారు. వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

### మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని

# సఖీ వన్ స్టాఫ్ సెంటర్ కేంద్రం

**డ్వాక్రా మహిళలకు అవగాహనా కార్యక్రమం**




**ఖమ్మం, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా చింతకాని గ్రామ పంచాయితి లోని కార్యాలయం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సఖీ వన్ స్టాఫ్ సెంటర్ కేంద్రం సిబ్బంది డ్వాక్రా మహిళలకు సఖీ కేంద్రం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం సఖీ కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ మహిళలకు, బాలికలకు గృహ హింస క్రింద గురి అవుతున్న మహిళ శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా గానీ, లైంగికంగా, వరకట్న వేదింపులకు గురి అవుతున్న మహిళలు ఆశ్రయం కల్పించడానికి ఉన్నదీ అని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో సఖీ వన్ స్టాఫ్ సెంటర్ కేంద్రం ఉన్నది అని సఖీ కేంద్రకు డైరెక్ట్ గా రావొచ్చు లేదా వెంటనే మహిళా హెల్ప్ లైన - 181 కి చేయవచ్చు అని అత్యవసర పరిస్థితులలో సఖి వ్యాన్ ద్వారా సఖి టీమ్ వారు వారి వద్దకు వెళ్ళి వారిని ఆఫీసుకు తీసుకొని వచ్చి తనకు అండగా దైరాన్ని కల్పించి 5 రోజులు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుంది అన్నారు. సఖి కేంద్రంలోని 5 రకాల సర్వీసులు వైద్య సహాయం, తాత్కాలిక వసతి సౌకర్యం, పోలిస్ సహయం,కౌన్సిలింగ్ సహాయం, లీగల్ సహయం అందించబడుతుంది అని సఖి కేంద్రం 24/7 అన్ని వేళలో అందుబాటులో ఉంటుంది, 5 రకాల సర్వీసులు ఉచితంగా అందించబడుతాయి సిబ్బంది పేర్కొన్నారు. మహిళా హెల్ప్ లైన్ - 181,100,112 శక్తి శక్తి సదరు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ - 1098, సైబర్ క్రైమ్ - 1930 ల గురించి, లింగ సమానత్వం, మహిళా సాధికారత గురించి డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సఖి లీగల్ కౌన్సెలర్ ఈ అంజనీ , పారామెడికల్ రజియ. డి హెచ్ ఇ డబ్ల్యు కో - ఆర్డినేటర్ - సమ్రిన్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకోవాలి

○ రూ.4 కోట్ల 90 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**మణుగూరు, సెప్టెంబర్ 15(జనంసాక్షి):**
అందమైన పార్క్ ఆహ్లాదకరమైన వాతా వరణంలో మణుగూరు ప్రజలు ఆస్వాదించ డానికి మినీ ట్యాంకు బండ సుందరీకరణ పనులు చేపట్టనున్నామని పినపాక నియో జకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా అంబేద్కర్ సెంటర్ నుంచి మునిసిపాలిటీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.. మున్సిపాలిటీ పరిధిలో రూ. 4 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణుగూరు పట్టణం లో సాయంత్రం వేళ చక్కగా కుటుంబంతో సరదాగా గడపటానికి మంచి ప్రదేశం ఉండాలని నాయుడు కుంట చెరువు కట్టపై సిసి రోడ్డు, పూల సెంటర్ నుంచి శివలింగా పురం వరకు అలాగే మున్సిపాలిటీ రోడ్డు నుంచి స్నేహ గార్డెన్ కార్నర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు మినీ ట్యాంక్ బండ పై ఫుట్ పాత్, వాకర్స్ కోసం చిప్స్ రోడ్డు, చెరువు చెట్టు సైడ్ డ్రైన్, నిర్మాణము చేపడుతున్నామని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా ఇటు శివలింగాపురం అటు గాంధీ బొమ్మ సెంటర్ కు వెళ్లాలంటే సరైన రోడ్డు, వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి ఇబ్బందులను గ్రహించి రూ.4 కోట్ల 90 లక్షల వ్యయం తో శివలింగాపురం, బాపన కుంట ప్రజల ఇబ్బందులు తీరుతా యని తెలిపారు. శివలింగా పురం, బాపనకుంట గ్రామా లలో తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులను ముందుకు తీసు కెళ్తానని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్నటు వంటి పథకాలను వివరించి ప్రతి ఒక్కరు సంక్షేమ పథకా లను సద్వినియోగపరచు కోవాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైనా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్యపడవద్ద ని తెలిపారు. గత పాలకుల పాలనలో మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయక ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులు చూడలేక ఏం చేయాలో కొంతమందికి అర్థం కావట్లేదని తెలిపారు. భారీ వర్షాలు కురిసిన మణుగూరు మండల ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా కట్ల వాగు, మోట్ల వాగు, కోడిపుంజుల వాగులను పూడిక తీసి చుక్కనీరు కూడా నిలవకుండా చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటడం కాదు వాటి సంరక్షణ కూడా మీ బాధ్యతగానే తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి ప్రసాదరావు ఎంపీడీవో శ్రీనివాసరావు , డి ఈ శ్రీనివాసరావు ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మైనార్టీ అధ్యక్షులు రహీం భాషా, మెప్మా మహిళలు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు వికలాంతులు వికలాంగులకు పెన్షన్ పెంచాలి

**మధిర, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
స్థానిక మధిర ఎమ్మార్వో కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్ వీహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో కార్యాలయాన్ని దిబ్బంధం చేయడం జరిగినది.రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచుకుంటే తాడోపేడో తెలుసుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అధికారం వచ్చిన వెంటనే వృద్ధులు వితంతు వులు వికలాంగులు పించను రూ.2000 నుండి రూ.4000లు, రూ.4000 నుండి రూ.6000 వరకు పింఛను పెంచుతామని హామీ ఇచ్చారు కానీ2 సంవత్సరాలు అవుతున్న గాని పింఛన్లు పెంచకపోవడం బాధాకరంగా ఉందని నాయకులు అన్నారు. ముందుగా తాసిల్దార్



రాంబాబుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో పాశపు ఏసుక మాదిగ కనకపుడి శ్రీనివాస్ మాదిగ రాయబారపు దాసు మాదిగ కూరపాటి సురేష్ మాదిగ మేకల రాజా మాదిగ వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ దోర్నాల ఆంజనేయులు మాదిగ మెసుపోగు ఇర్మియ మాదిగ పల్లె పొగుడు పల్లె పోగు స్వామి తేల్లూరి రాజరత్నం మాదిగ గుమ్మడి రామారావు ఎస్.కె రంజాన్ విహెచ్పిఎస్ నాయకులు ఎండి యూసుఫ్ దోర్నాల సుజాత ఏసుబాబు తదితరుల పాల్గొనగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామ శెట్టి నాగేశ్వరావు జిల్లా కార్యదర్శి చిలివేరులు సాంబశివరావు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొంచెం కృష్ణారావు జిల్లా కౌన్సిల్ నెంబర్ బాపట్ల రమేష్ టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్ మరస కట్ల స్వర్ణాకర్ బిజెపి నాయకులు జిల్లా నాయకులు పగిడిపల్లి కాశీ రావు సంఘీభావం తెలిపారు.



## వర్కర్ల సమ్మెతో వంట చేసిన టీచర్లు

**చంద్రుగొండ,సెప్టెంబర్ 15( జనంసాక్షి ):**
సెప్టెంబర్ 12 నుండి డైలీ వేజ్, కాంటినిజెంట్ కార్మికులు గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిరవధిక సమ్మెకు దిగడంతో విద్యార్థులకు గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వంటావార్పు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కు ఉపక్రమించారు. పాఠశాల హెచ్ఎం సునీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులకు వంటలు చేసి మధ్యాహ్న భోజనానికి ఉపక్రమించి వారికి భోజనం అందజేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో 140 మంది విద్యార్థులు 3వ తరగతి తొమ్మిదవ తరగతి వరకు విజయనభ్యసిస్తున్నారు.వర్కర్లు తమను పర్మినెంట్ చేయాలని టైం స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె 4వ రోజుకు చేరుకుంది. ఏప్రిల్ నుండి తమకు జీతాలు రావటం లేదని వెంటనే అందించాలని డిమాండ్లతో సమ్మెను ప్రారంభించారు



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**మధిర, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :**
మధిర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మల్లు నందిని సమక్షంలో మాటూరు ఎస్సీ కాలనీకి చెందిన ఎకిటాల కృష్ణారావు పుట్ట పుల్లారావు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాటూరు గ్రామానికి చెందిన పుట్టా కిరణ్ ,పుట్ట వెంకట రామ కంచి పోగు నాగేశ్వరరావు కంచి పోగు మంగమ్మ గొల్లమందల ముత్తయ్య గొల్లమందరం వెలిశమ్మ రాయబరపు మోహన్ రాయబరపు చిట్టెమ్మ వేల్పుల మరియమ్మ పుట్ట ఈరలమ్మ పుట్టా మరియమ్మ పందుల దానమ్మ పొట్ట ఏసమ్మ తదితరులు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా మల్లు నందిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ అభివృద్ధి కి ఎంతో కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీ లో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ కమిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ సెమినార్‌లో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన త్రివేణి విద్యార్థి

**ఖమ్మం, (జనంసాక్షి):**
విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం బెంగళూరు వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ 2025 లో త్రివేణి విద్యార్థి కే.వనిషారెడ్డి డిస్ట్రిక్ట్ సాయి లో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయింది. ఖమ్మం పట్టణంలోని సైన్స్ మ్యూజియంలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో ప్రథమ స్థానం పొందిన వనిషారెడ్డిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ మండల్ విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ , ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామారావు, జీవశాస్త్ర జిల్లా రిసోర్స్ పర్సన్ టి మాధవరావు, హాజరైన ఉపాధ్యాయులు మొదలగువారు అభినందించారు. త్రివేణి విద్యాసంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు చదువులోనే కాక జిల్లా, రాష్ట్ర ,జాతీయ, మరియు అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షలలో మరియు సైన్స్ కి సంబంధించిన కాంపిటీషన్స్ లో



ప్రతిభ చాటుతున్నారని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు, సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## అండర్ పాస్ ఎత్తు పెంచే వరకు పనులు నిలుపుదల చేయాలి

**మధిర, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :**
అండర్ పాస్ నిర్మాణం ఎత్తు పెంచే వరకు పనులు నిలుపుదల చేయాలని నిధానపురం గ్రామ ప్రజలు సోమవారం పనులు జరుగుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. నాగపూర్ నుండి అమరావతి వరకు నిర్మిస్తున్న గ్రీన్ పీల్డ్ హైవే పనుల్లో భాగంగా మండల పరిధిలోని నిధానపురం గ్రామం సమీపంలో అండర్ పాస్ నిర్మాణం ఎత్తు తక్కువగా ఉందని, ఎత్తు పెంచాలన్నారు. ఈ రహదారి గుండా మధిర నుండి అంబారుపేట నిధానపురం మోలుగుమాడు ఇనగాలి రామన్నపాలెం తదితర గ్రామాలకు రాకపోకలు కొనసాగుతుంటాయి. వ్యవసాయ పనుల నిమిత్తం వరిగడ్డి లారీలు, సుబాబుల లారీలు, వరి కోత మిషన్లు, భారీ వాహనాలు రాకపోకులకు ఈ అండర్ పాస్ ఎత్తు సరిపోదని, ప్రజలు ఇబ్బందులు గురి కావాల్సి వస్తుంది. ప్రస్తుతం నిర్మిస్తున్న అండర్ పాస్ ఎత్తు 12 నుంచి 15 అడుగుల వరకే ఉంటుందని దీనిని 18 నుంచి 20 అడుగులు ఎత్తు వరకు పెంచాలని రైతులు కోరుతున్నారు. ఎత్తు పెంచే వరకు అండర్ పాస్ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని, లేకుంటే అడ్డుకుంటామని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైన్‌లో విద్యుత్ స్తంభం



**ఖమ్మం రూరల్, సెపెంబర్ 15(జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలంలోని ఎం. వెంకటాయపాలెం గ్రామంలో కురవి-కోదాడ జాతీయ రహదారికి ఇరువైపులా సైడ్ డ్రైనేజ్ ను నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సోమవారం అంబేద్కర్ సెంటర్ లోనే మూల మలుపు వద్ద సైడ్ డ్రైనేజ్ నిర్మాణంలో భాగంగా విద్యుత్ స్తంభాన్ని పక్కకు తీసివేయకుండానే సైడ్ డ్రైన్ లోనే విద్యుత్ స్తంబాన్ని ఉంచి నిర్మాణం చేపడు తుండటంతో ఆ రహదారి గుండా పయనించే ప్రయాణికులు, పాదాచారులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. జాతీయ రహదారుల అధికారి నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా వారికే తెలియాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### 51 వేల నగదు 4 బైకులు స్వాధీనం



**కల్లూరు సెప్టెంబర్ 15(జన సాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని తూర్పు లోకవరం గ్రామ శివారు లో పేకాట స్థావరంపై ఎస్ ఐ డి హరిత ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది విశ్వాసనీయ సమాచారం మేరకు సోమవారం సాయంత్రం దాడి చేసి ఏడుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకున్నారు. పేకాట స్థావరం పై దాడి ఘటనలో 51 వేల రూపాయల నగదు నాలుగు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని పేకాట ఆడుతూ పట్టుబడిన సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి హరిత తెలిపారు.

### స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం

# చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద బిజెపి

**నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పిలుపు**



**భువనగిరి, రూరల్ సెప్టెంబర్15(జనంసాక్షి)**

స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల ప్రజల మధ్యన జరిగిన మత ఘర్షణగా చిత్రీకరించడానికి మతోన్మాద బిజెపి ప్రయత్నిస్తుందని నాటి చరిత్రనే పూర్తిగా వక్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ విమర్శించినారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆనాటి పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ కొల్లూరి పోచయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం వారి సతీమణి చంద్రమ్మ గారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ పల్లెల్లో భూసాములు, జమీందారుల, జాగిర్దారుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ముందుండి ఉద్యమాన్ని నడిపి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలియజేశారు. ప్రధానంగా గ్రామాలలో భూస్వాములు, జమీందార్లు, దేశ్ముఖుల దోపిడీకి అణిచివేతకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూములను పేదలకు పంచాలని, వెట్టి చాకిరి పోవాలని సబ్బండ జాతులతో పాటు వృత్తిదారులను ఐక్యం చేసి పోరాడిన చరిత్ర ఎర్ర జెండాలదని అన్నారు. తెలుగు భాష అభివృద్ధి కోసం, కౌలుదారులకు రక్షణ కల్పించాలని, శిస్తును రద్దు చేయాలని ఉద్యమించిన చరిత్ర కూడా కమ్యూనిస్టులకు ఉన్నదని అన్నారు. ఆనాడు రైతాంగాన్ని దోచుకున్న భూస్వాములు, ప్రజలు పీడించినవారు దొరలు కూడా హిందువులేనని వీరికి అండగా నిలిచినా రజాకారులనేత ఖాసిం రజ్వీ ముస్లిం మతోన్మాదని, నిరంకుశ నిజాం రాజు కూడా ముస్లిమేనని హిందూ భూస్వాములు, ముస్లిం రాజు, రజాకార్లూలు కలిసి తెలంగాణ ప్రజలను పీడించడానికి దోపిడీ చేయడానికి మతం అడ్డు రాలేదని పరస్పరం బాగా సహకరించుకున్నారని తెలిపారు. వీరి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజలు మత భేదాలు పక్కనపెట్టి ఐక్యంగా తిరగబడ్డారని ఈ చరిత్రను బిజెపి తెలుసుకోవాలని అన్నారు. నాటి పోరాటంలో బలైన మమ్మద్ బందగి, కలం యోధుడు సోయాబుల్లాఖాన్, మఖ్దుం మోహినుద్దీన్ లాంటివారు ముస్లింలేనని తెలిపారు. నాటి పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ పాత్రలేదని ఏనాడు ఉద్యమంలో పాల్గొనలేదని చరిత్ర లేని చరిత్ర లేని మతోన్మాదులు చరిత్ర కలిగిన ఎర్ర జెండా పార్టీలను, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించడం చాలా దారుణమని ఈ బీజేపీ యొక్క తప్పుడు పద్ధతులను గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొల్లూరి పోచయ్య గారి స్ఫూర్తితో మరో మారు భూ పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ ప్రజలను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, జిట్ట అంజిరెడ్డి, కొండపురం యాదగిరి, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు, గ్రామ మాజీ సర్పంచ్ మోలుగు రాములమ్మ , గ్రామ నాయకులు, ప్రజలు కొండపురం పాల్, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, కొండపురం శ్రీను, పొట్ట పెంటయ్య, మోలుగు బిక్షపతి, నాగరాజు, కొండపురం భాగ్యలక్ష్మి, కిష్టమ్మ, పద్మ, అల్లంపెల్లి సుగుణ, పోలపాక గణేష్, కొల్లూరి రాణి తదితరులు పాల్గొన్నారు.

# రజక ఫెడరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే నియమించాలి

## ఉచిత విద్యుత్ పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### జిల్లా ఉపాధ్యక్షుడు అవనగంటి స్వామి





భువనగిరి, సెప్టెంబర్ 15(జనం సాక్షి)

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రం టీఎన్జీవో భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి మదార్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో వృత్తి ఆధునికరణ ఉపాధి కల్పనకు మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయిన హామీని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదురూరి మదార్ విమర్శించారు. దోబీఘాటు స్థలాలను కాపాడటానికి పెండింగ్ ఉచిత విద్యుత్ బకాయి బిల్లును వెంటనే పూర్తిస్థాయిలో విడుదల చేయాలి ప్రత్యేకంగా ప్రహరి గోడలు నిర్మించాలని కోరారు .అదేవిధంగా వృత్తిదారులు కాలినడకన బట్టలు తీసుకురావడం మూలంగా మోఫైడ్ వాహనాలు అందించాలని, రజక ఫెడరేషన్కు వెంటనే పాలకవర్గాన్ని నియమించాలని, బడ్జెట్ను విడుదల చేయాలని ,అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలను వెంటనే మంజూరు చేయాలని ,నూతనంగా ఉచిత విద్యుత్ పథకం ఆన్లైన్ యాప్ ని తెరిపించి కొత్త వాళ్లకు కూడా కరెక్షన్లు ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్లి మాట్లాడుతూ ఆలేరు మోత్కూర్ లో మోదరన్ దోబిఘాట్లు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని, అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ధోబిఘాట్లకు ప్రహరీ గోడ నిర్మించాలని, వాటికి అవసరమయ్యే నిధులు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని అదే విధంగా ఉచిత విద్యుత్ పథకం లో జిల్లావ్యాప్తంగా పెండింగ్ బకాయి బిల్లులు ఒక్కో వృత్తిదారుడుపై 30 వేల నుండి 80,000 వరకు బకాయిలు ఉన్నాయని, వెంటనే పెండింగ్ బకాయి బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు 50యేండ్లు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి అధ్యక్షతన జరగన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా సహాయ కార్యదర్శులు వడ్డెమాను రవి ,బొడ్డుపల్లి సతీష్, జిల్లా సలహాదారులు బాతరాజ్ యాదయ్య, ఎలిమినేటి నగేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎలిమినేటి మురళీకృష్ణ, భువనగిరి శ్రీనివాస్ ,పొన్నఉప్పలయ్య, వల్లకొండ రమేష్ ,పేడకంటి లింగస్వామి, గరిసే నరసింహ ,పహాడాల బిక్షపతి, దాల్బిరాము యాదగిరి కూసంపల్లి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రమాదవశాత్తు కృష్ణానదిలో మునిగి మహిళ మృతి

**చింతలపాలెం(జనంసాక్షి)**



సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, చింత్రియాల గ్రామానికి చెందినటువంటి బడుగుల సైదమ్మ భర్త సైదులు వయసు 54 సంవత్సరాలు 14-09-2025 రోజున ఉదయం 9:30 గంటల సమయంలో గేదెలను మేపుకోవడం కొరకు కృష్ణానది వద్ద ఉన్నటువంటి తన యొక్క భూమి వద్దకు వెళ్లగా సాయంత్రం సమయంలో గేదెలు నీటిలోనికి వెళ్ళగా వాటిని తోలుక రావడం కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయినది. కుటుంబ సభ్యులు మరియు బంధువుల గాలింపు చర్యలు చేపట్టగా తేదీ 15-09-2025 రోజున ఉదయం 6:00 గంటలకు మృతదేహం లభించడం వలన మృతురాలి కుమారుడు బడుగుల గోపిరాజు ఫిర్యాదు మేరకు చింతలపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి.వెంకయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.



### ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం పెన్షన్ దారులకు తక్షణమే పెన్షన్ పెంచాలి

**- ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, సిహెచ్పిఎస్ సంఘం నాయకులు**

**మునగాల, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** వికలాంగుల,వృద్ధుల చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 4 వేల నుండి 6 వేల వరకు వృద్ధులకు, చేయూత పెన్షన్ దారులకు 2 వేల నుండి 4 వేలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యా లయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా మునగాల తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, సిహెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ముట్టడించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, చేయూత పెన్షన్ దారులు కొత్తపల్లి గోపయ్య, పంది గోపమ్మ, లంజపల్లి లింగమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ,లక్ష్మి, మల్లేశ్వరి, పుల్లమ్మ, మైసమ్మ, తిరుపమ్మ, రఘునాథం, లంజపల్లి వెంకయ్య, అక్కమ్మ, సుజాత, లంజపల్లి వెంకయ్య, కందుల వెంకటమ్మ, కీత సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి రాంబాబు**



**మునగాల, సెప్టెంబర్ 15( జనంసాక్షి):** ట్రాన్స్పోర్ట్ రవాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, రవాణ రంగంలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సిబిటియు అనుబంధ సంఘం మండల ప్రథమ మహాసభల సందర్భంగా ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ, రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళలకు ఉచిత బస్సుల వలన స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. అనంతరం ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా సుంకరి అంజయ్య, అధ్యక్షులుగా జె కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ, విజయ్ కుమార్, ఎన్ గోపి, కార్యదర్శిగా జె నరేష్, సహాయం కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, పి ప్రసాద్, కోశాధికారి కె ఈదయ్య, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబిటియు జిల్లా కమిటీ సభ్యులకు బచ్చలకూర స్వరాజ్యం, ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జిల్లా కోశాధికారి జె. కిషోర్ కమిటీ సభ్యులు జి. వెంకటేశ్వర్లు, జి. శ్రీను, జబ్బారు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

## ఎస్సై రవీందర్ నాయక్

### పినాకిల్ స్కూల్ లో మోటివేషన్ క్లాసులు ,

### మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం



**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, ఇంపాక్ట్ ట్రైనర్ యాంటీ నార్కోటిక్ సోల్జర్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, ఇంపాక్ట్ ట్రైనర్ సరికొప్పుల నాగేశ్వరరావు లు అన్నారు. సోమవారం వారు స్థానిక పినాకిల్ స్కూల్ లో మోటివేషన్ క్లాసులు మరియు మాదక ద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. సమయం చాలా విలువైనదని రోజులో ఉండే 24 గంటలలో 7 గంటలు అమ్మ నాన్నలతో, ఆటపాటలతో గడపాలని, 8 గంటలు నిద్రపోవాలని మిగతా 9 గంటలు చదువుకు కేటాయించాలని కోరారు. మంచి నడవడిక గల విద్యార్థులుగా, బావి భారత పౌరులుగా ఉన్నత స్థానంలో ఉంటే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ మధార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాబుద్ధులతో జీవితంలో స్థిరపడే విధంగా మేము తీర్చిదిద్దుతాం

### సిద్ధార్థ , శివ సాయి ఐటిఐ లలో సర్టిఫికెట్లను ప్రధానం చేసిన కరస్పాండెంట్ కట్ట మోహన్ రెడ్డి, వైశాఖ రెడ్డి జాబ్ మేళాలో మెగా కంపెనీలో ఉద్యోగం సాధించిన జూపల్లి భగత్( ఫిట్టర్ )







**భువనగిరి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐ లలో 2023 –2025 బ్యాచ్కు చెందిన విద్యార్థులకు పాసైన సర్టిఫికెట్లను నేడు ప్రధానం చేయడం జరిగింది. మరియు అశోక్ లేలాండ్, స్ప్రెడ్ ఆర్గానిక్, గచ్చి ఎలక్ట్రో, ఏ జి ఐ గ్లాస్ ప్యాక్ భువనగిరి కంపెనీలకుచెందిన వారితో ఈరోజు ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులకు జాబ్ మేళాను నిర్వహించడం జరిగింది. ఇట్టి సందర్భంగా కరస్పాండెంట్లు మాట్లాడుతూ 2011లో మా యొక్క ఐటిఐ లను ప్రారంభించి ఆనాటి నుండి ఈనాటి వరకు ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపామని ప్రభుత్వ రంగ సంస్థలైన విద్యుత్ డిపార్ట్మెంట్ మరియు రైల్వే డిపార్ట్మెంట్లో చాలామంది విద్యార్థులు ఉద్యోగాలు పొందాలని అదేవిధంగా ప్రైవేట్ కంపెనీలకు చెందినటువంటి చాలా కంపెనీలు మా వద్ద జాబ్ మేళాను నిర్వహించిన సందర్భంలో వందల మంది విద్యార్థులు ఆ యొక్క జాబ్ మేళాలో పాల్గొని సెలెక్ట్ అయి ఉద్యోగాన్ని పొంది అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాల యాజమాన్యానికి మంచి పేరు తీసుకొచ్చి జీవితంలో స్థిరపడ్డారని అదేవిధంగా నూతనంగా అడ్మిషన్ తీసుకుంటున్నటు వంటి విద్యార్థులు వారి యొక్క తల్లి దండ్రులకు సూచనప్రాయంగా తెలియ జేస్తూ మీ యొక్క పిల్లల్ని మంచి భవిష్యత్తు పొందాలంటే సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐ లలో అడ్మిషన్ తీసుకొని ఇక్కడ నేర్పించినటువంటి విద్యాబుద్ధులతో జీవితంలో స్థిరపడే విధంగా మేము తీర్చిదిద్దుతామని మా యొక్క ఎక్స్పీరియన్స్ మరియు మా వద్ద విద్యనాభ్యసించిన విద్యార్థులు జాబులు సంపాదించడమే నిదర్శనమని అన్నారు ఎంతోమంది పేద విద్యార్థులకు కూడా సహాయపడుతూ వారికి సలహాలు సూచనలు చేస్తూ కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా కృషి చేశామని తెలియజేశారు. విద్యార్థులు కూడా గ్రామీణ ప్రాంతాల నుండి భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి మా యొక్క ఐటిఐ లలో అడ్మిషన్ తీసుకొని శ్రద్ధగా వినయంగా కళాశాలకు వచ్చినట్లయితే వారి భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకునే అవకాశం పొందుతారని వేరే చెడు అలవాట్లకు విద్యార్థులు గురికాకుండా తల్లిదండ్రుల సహకారం కూడా అవసరమని ఆ విధంగా విద్యార్థులు కళాశాలకు వచ్చి ఉత్తీర్ణత పొందే విధంగా పాటుపడాలని సూచనప్రాయంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గంగారం నాగరాజు, గోరంత భాస్కర్, సాయి వంశీ, అనిల్ కుమార్, అరుణ ఎడ్ల ప్రదీప్ సుమారు 200 నుండి 300 వరకు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

- ప్రభుత్వ చేతకానితనమే నేడు కాలేజీల మూసివేత
- బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్?

**మునగాల, సెప్టెంబర్ 15( జనంసాక్షి):**



రాష్ట్రంలో 14 లక్షల మంది పైగా ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు 8158 కోట్ల రూపాయలను వెంటనే రిలీజ్ చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమైన స్కాలర్ షిప్, ఫీజు బకాయిల స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఎస్సీ ఎస్టీ, బీసీల అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. అనేక స్కీములకు లక్షల కోట్ల అప్పు తెస్తున్న ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకంకు ఒక 6 వేల కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. పైగా ఈ పథకంకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 20నెలల కాలంలో 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని అన్నారు. ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి కూడా ఒక్క రూపాయి విడుదల చేయకుండా ల్యాప్స్ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ ఎస్టీలకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుందని, వీటిని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా 15 వందల కోట్లు విడుదల చేశారని, కానీ మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్షిప్, విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ స్కీమును సక్రమంగా అమలు చేయక పోవడం వలన లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టి వేయబడుతుందని, ఈ ఫీజుబకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్టకష్టాల పాలవుతున్నారన్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారన్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని తెలిపారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారని, పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికె ట్లు ఇవ్వడం లేదని, ఉద్యో గాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఆర్థిక శాఖ కమిషన్ల శాఖ మారిందని 10% 15% కమిషన్లు తీసుకొని కాంట్రాక్టర్ల బిల్లును చెల్లిస్తుందని, కానీ 14 లక్షల మంది పేద పిల్లల బిల్లులు చెల్లించడం లేదన్నారు. వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసి కాలేజీలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్ పంపిణీ

**చౌటుప్పల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**



మండలంలోని దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రకాశం ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్టు వారి ద్వారా ఒక లక్ష ఇరవై వేల రూపాయలు విలువైన వైట్ యూనిఫామ్స్ ప్రైమరీ విద్యార్థులకు మరి హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ విచ్చేసి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. దుస్తులు అందించిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎలికట్టే గురువా రావు ఏసిపి మధుసూదన్ రెడ్డి రిటైర్డ్ ప్రొఫెసర్ అండ్ ట్రస్ట్ చైర్మన్ పి మోహన్ రావు,టంగుటూరి ప్రకాశం పంతులు గారి మనుమడు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టంగుటూరు శ్రీరామ్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి గట్టు ప్రియాంక సుగుణమ్మ ఉపాధ్యాయులు శివ జ్యోతి దేవని ఉస్మాన్ శ్రీలత అంజయ్య నిర్మల రాణి కవిత శారద విజయలక్ష్మి విజయ విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు రెండు రోజులు బంద్

### యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ అసోసియేషన్

**భువనగిరి, సెప్టెంబర్ 15( జనంసాక్షి)**



భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ అసోసియేషన్ సమావే శమై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్సీ ఇండస్ట్రీపై జి ఎస్ టి పెం చినందున ఫ్లెక్సీ మెటీరియల్, ఫ్లెక్సీ కల ర్స్, ముడి సరుకులు మరియు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగిన కారణంగా జిల్లాలోని మొత్తం ఫ్లెక్సీ షాపులు సెప్టెం బర్ 17 & 18,2025 బుధవారం మరియు గురువారం 2 రెండు రోజులు బంద్ ప్రకటిస్తూ పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తూరి పాండు, గౌరవ అధ్యక్షులు కృష్ణ ఆనంద్ మోహన్ (టప్పు), జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల శ్రీకాంత్, మద్దూరి శ్రీకాంత్, కోశాధికారి గుమ్మడి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గోపి కరుణాకర్, తాడూరి భాస్కర్, కటకం చంద్రశేఖర్, పుప్పాల మధు పాల్గొన్నారు.

# వనజ మేడం విద్యార్థులను తీర్చి దిద్దిన విధానం మర్చిపోలేనిది

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు వనజ టీచర్ కు ఆత్మకూర్ (ఎస్) పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆత్మీయ అభినందన**

**ఆత్మకూర్ (ఎస్) (జనంసాక్షి):**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్ (ఎస్) ప్రధానో పాధ్యాయురాలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు పి. వనజ ఇటీవల బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామవరం (మోతే మండలం) కు వెళ్ళింది. ఈ సంద ర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు వి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన వీడ్కోలు అభినందన సభ ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ వనజ మేడం నూతన వినూతన బోధనా పద్ధతులతో విద్యార్థులను తీర్చి దిద్దిన విధానం మర్చిపోలేనిదని ప్రశంసించారు. వనజ మేడం ఉపాధ్యాయులను సమన్వయపరిచి వేసవిలో బడిబాట కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు భరోసా నిచ్చి సుమారు 50 నూతన అడ్మిషన్లు పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా హాజరైన మండల విద్యాధికారి ధారాసింగ్ మాట్లాడుతూ వనజ మేడం ఈ మండలంలో 27 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాల కిష్టసముద్రం, ప్రాథమిక పాఠశాల నెమ్మికల్ (హరిజనవాడ) మండల ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్ (ఎస్)లో పనిచేసినారు. పనిచేసిన ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణతో విద్యార్థులను వృద్ధిలోకి తీసుకొచ్చిందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులను చదువుపట్ల ప్రేరేపించి ఉన్నత మైన మార్గ నిర్దేశం చేసిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక కోచింగ్ ద్వారా అనేకమంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలో అడ్మిషన్ పొందుటకు కృషి చేసిందన్నారు. పాఠశాల విధుల నుండి విడుదలైతున్న సందర్భంలో గ్రామస్తులు తెలుసుకొని వనజ



మేడం సేవల్ని గుర్తు చేసుకుంటూ మేడం ఇక్కడే ఉండాలని మా పిల్లల కోసం ఆమె చేసిన కృషి మరువలేనిదని అన్న సంఘటన జిల్లా విద్యాశాఖను కుదిపేసిందన్నారు.ఇటీవల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల ప్రగతి, పాఠశాల అభివృద్ధి పట్ల ప్రధానోపాధ్యాయురాలు వనజ కృషిని కలెక్టర్ ప్రశంసించిన విషయం తెలిసిందే నన్నారు.విద్యార్థులు మా మేడం మాకే ఉండాలని కన్నీళ్ల పర్యంతమై మేడం చుట్టుముట్టి వెళ్ళొద్దని అడ్డుపడి ఏడవడం అందరిని దుఃఖ సముద్రంలో ముంచిందన్నారు. మేడం పిల్లలతో పెనవిసుకున్న బంధం వల్ల విద్యార్థుల దుఃఖాన్ని ఆపడం అక్కడున్న ఉపాధ్యాయులకు సాధ్యం కాలేదని ధారాసింగ్ గుర్తు చేసినారు. అనంతరం కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు వనజ మేడంను పూలదండ శాలువా మెమొంటోతో ఘనంగా సత్కరించినారు. వనజ మేడం పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరికీ, నోటు పుస్తకాలు, పలుకలు, పెన్నులు పెన్సిల్లు, రైటింగ్ ప్యాడ్స్ బహుకరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న కుమార్, మాజీ ప్రధానోపాధ్యాయురాలు వెన్న ఊర్మిళ, ఉపాధ్యాయులు రంగా జగన్, చౌదర్ రెడ్డి, రమేష్, సురేందర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

◆ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి ◆ సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళ కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడీ ఉద్యోగుల సమస్య పరిష్కారం కై మంత్రుల ఇళ్ళ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రి ప్రైమరీ, పీఎం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించి అంగన్వాడీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్ తోపాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్య విధాన చట్టాన్ని తెచ్చిందని ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా అంగన్వాడి ఉద్యోగస్తులు నిలబడి పోరాటాలు చేయాలని వారు అన్నారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు అనేక హామీలు ఇచ్చారని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తానని, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తానని చెప్పి నేటికీ హామీలు అమలు చేయలేదని వారన్నారు.
ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని విద్యాబోధనాల బాధ్యత అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కి



ఇవ్వాలని ఒకే ఆన్లైన్ యాప్ ఉండే విధంగా వెంటనే నిర్ణయం చేసి ఫైజి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్ను టీచర్స్ అందజేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్ప ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు గ్రాడ్యుటి చెల్లించి రిటైర్డ్ అయిన అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి శరత్తులు లేకుండా ఆసరా పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని తక్షణం బిఎల్ఓ డ్యూటీనీ రద్దు చేసి అదనపు పనివారాన్ని తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీలం. శీను, ఎస్ రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మిట్టగనుపుల ముత్యాలు, షేక్ యాకూబ్, అంగన్వాడి నాయకురాలు భాస్కరమ్మ, స్వరూప, ధనలక్ష్మి, నాగలక్ష్మి, లింగమ్మ, శారద, విజయలక్ష్మి, నాగేశ్వరమ్మ, ప్రియాంక, శ్రీలత, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ళు టీయూడబ్ల్యుజే (ఐజెయూ) కమిటీ వినతి

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం హామీ**

**భువనగిరి, సెప్టెంబర్ 15(జనం సాక్షి)**
వర్కింగ్జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి హామీ ఇచ్చారు. భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యుజే (ఐజేయూ) కమిటీ జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రతినిధులు కుంభంను కలిసి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారే అత్యధికంగా జర్నలిస్టుల వృత్తిలో ఉన్నారని వివరించారు. అక్రిడేషన్తో సంబంధం లేకుండా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికి ఇళ్లు మంజూరు చేయాలని విజప్తి చేశారు.డివిజన్ కేంద్రం నుంచి మున్సిపాలిటీ కొనసాగుతున్న భువనగిరి జిల్లా కేంద్రంలో దశాబ్ధాలుగా పనిచేస్తున్న వారికి ఒక్కరికి కూడా ప్రభుత్వం గతంలో ఇల్లు మంజూరు చేయలేదన్నారు. అలాగే అన్ని మండలాల్లో ఉన్న జర్నలిస్టులు కొన్నేళ్లుగా ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అనిల్కుమార్రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు రెండవ విడుత ఇందిరమ్మ జాబితాలో ఇళ్లు మంజూరు చేస్తానన్నారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యుజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త భట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, యూనియన్ ప్రతినిధులు కందుకూరి సోమయ్య, పాశం నవీన్, పత్తిపాటి ఆనంద్, ఆరె కుమార్, ఎండీ జమాలోద్దీన్, బొడిగిదిలిప్, సతీష్, ముద్దం ఉదయ్రెడ్డి, మెరుగు అనిల్, ఎండీ జాకీర్,శత్రునాయక్,కనక బాలకృష్ణ, బొల్లేపల్లి కిషన్, దుబ్బ సురేష్, కూరెల్ల శ్రీనివాస్, శంకర్, టీజేయూ అధ్యక్షుడు షానూర్ బాబతదితరులుఉన్నారు.

# బితిరుపతయ్య చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**హాలియా సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
హాలియా పట్టణం కి చెందిన బత్తుల తిరుపతయ్య ఇటీవల గుండెపోటు తో మరణించటం జరిగింది. సోమవారం వారి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న లిబినల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ,తిరుపతయ్య దశ దిన కార్యక్రమం సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ తోపాట బి.ఆర్.యస్ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,మాజీ AGP పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్,మాజీ కౌన్సిలర్ ముఖ్య సలహాదారుడు గౌని రాజరమేష్



యాదవ్,మిర్యాలగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ముఖ్య సలహాదారుడు పొదిల వెంకన్న యాదవ్,చింతల వెంకటేశ్వర్లు,పంగా లక్ష్మణ్ యాదవ్,మనాది పురుషోత్తం యాదవ్,చల్లా కోటేష్ యాదవ్,బూడిద గోవింద్ యాదవ్,కుంటిగోర్ల లింగయ్య యాదవ్,జానపాటి కోటేష్ యాదవ్, సాతిరి వసంత కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత..

**చిలుకూరు,సెప్టెంబర్ 15,(జనంసాక్షి):**
వి.హెచ్.పి.ఎస్, సి.పి.హెచ్.పి.ఎస్, ఎమ్.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేశ్ మాదిగ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేస్తూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.4000 నుండి రూ 6000 పెంచుతామని, అలాగే వృద్దులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2000 నుండి రూ 4000 పెంచుతామని హామీ ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట



ప్రకారం పెన్షన్లు పెంచలేదు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరగడంతో వికలాంగులు, వృద్దులు,వితంతువులు తీవ్ర ఇబ్బందులు పడుతు, పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదని అన్నారు. అంగవైకల్యం, నిస్సహాయ స్థితి, నిరాదరణ వల్ల ఇప్పటికే ఎన్నో అనుమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్ధం చేసుకోవాలని అన్నారు. చేయూత పెన్షన్లు పెంచాలని పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో చేయూత పెన్షన్ దారుల బృందం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడిన ప్రభుత్వం నుండి ఇప్పటికీ ఎలాంటి స్పందన లేదని అన్నారు. అలాగే నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఆర్.పి.ఎస్ మండల అద్యక్షులు ఎమ్. సూరిబాబు, ఎమ్.ఎస్.పి మైనార్టీ నాయకులు షేక్ మౌలానా, జిల్లా నాయకులు మేరిగ రామారావు, ఎలయ్య, రమణ, వీరబాబు, తదితరులు, పాల్గొన్నారు.



## పెన్షన్ల పెంపు కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

**మర్రిగూడ, సెప్టెంబర్ 15( జనం సాక్షి)**

పెన్షన్ల పెంపు కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ముట్టడి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం మర్రిగూడ తాసిల్దార్ కార్యాలయాన్ని చేయూత పెన్షన్ దారులతో ఆందోళన కార్యక్రమం నిర్వహించి మర్రిగూడ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు రూ 6000/- వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర గీత, నేత, బీడీ కార్మిక పెన్షన్ దారులకు రూ 4000/- మరియు కండరాల క్షీనత కలిగిన వారికి 15000/- అలాగే పెన్షన్ కోసం దరఖాస్తు పెట్టుకున్న వారికి నూతన పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఎంఎస్పి నల్గొండ జిల్లా ఉపాధ్యకులు జిల్లా తిరుమలేష్ మాదిగ, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మేతరీ రాములు, ఉపాధ్యక్షలు మునుకుంట్ల రమేష్, మహిళా అధ్యక్షురాలు పోలే కావేరి, ఎంఎస్పి మండల అధ్యక్షులు మైలారపు రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు యాచారం శివ కుమార్ మాదిగ, ఎడ్ల జంగయ్య,పెంటయ్య, సత్తయ్య,నిర్మల, యాదమ్మ,పర్వతాలు, నాగలక్ష్మి, శ్రీకాంత్, నగేష్ మరియు చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు..



## రామాలయంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైష్ణవ సంప్రదాయం ప్రకారం ఘనంగా నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం 6-00 గంటలకు దేవాలయ ఆవరణ నందు ఉట్లు కొట్టు ఉత్సవము వైభవంగా జరిపారు. అనంతరం శ్రీ స్వామి వారిని పల్లకిలో హుజూర్ నగర్ పురవీధులలో ఊరేగించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు యాదవ సోదరులు పాల్గొన్నారు.

## బైక్ మెకానిక్ జమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

**లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసిన తోటి బైక్ మెకానిక్ సోదరులు..**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** పట్టణంలో బైక్ మెకానిక్ పనిచేస్తూ అందరితో సానిహిత్యంగా మెలిగే జమేష్ గత నెల 18వ తారీఖున గుండెపోటుతో అకాల మరణం చెందారు. జమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని భావించిన తోటి మెకానిక్ సోదరులందరూ కలిసి జమేష్ కుటుంబానికి సోమవారం నాడులక్ష రూపాయల ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. తమ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో తోటి మెకానిక్ లు జానీ, ప్రసాద్, ముజీబ్, పుల్లయ్య, కిరణ్,, సైదులు, గోవిందరెడ్డి, వినోద్, జహంగీరి, నరసింహ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు..

వృద్ధులు, దివ్యాంగులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో

## "పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం




**ఆత్మకూరు ఎస్ ( జనంసాక్షి) :** దివ్యాంగులకు, వితంతువులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛను వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వృద్ధులు, దివ్యాంగులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ ఎదుట సోమవారం చేపట్టిన ధర్నాలో మేడి కృష్ణ మాదిగ మాట్లాడుతూ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడు స్తున్నా.. పింఛన్ల పెంపును పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అమిన్ సింగ్ వినతిపత్ర అందజేశారు ఈ కార్యక్రమంలో వీ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబా ఎం ఎస్ పి మండల అధ్యక్షులు నవీన్ మాదిగ, ఉపాధ్యక్షులు పిడమర్తి ఉమేష్ మాదిగ, అధికార ప్రతినిధి మిరియాల చిన్ని మాదిగ, బొల్లె పాక మహేష్ ,పల్లెలు నాగయ్య, బండి ఎల్లయ్య, ధర్మల నగేష్, కొప్పుల కళింగ రెడ్డి, బూడిద రామస్వామి, పిడమర్తి శీను మరి పెళ్లి శ్రీనివాస్, పాండవుల లింగయ్య, బత్తుల జంపయ్య, యశోద జానీ నవీన్,పాల్గొన్నారు.



జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా

## ఎంపికైన అనసూర్య

**చింతలపాలెం(జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 12 మంది సెకండరీ గ్రేడ్ టీచర్ లలో చింతలపాలెం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నకిరేకంటి అనసూర్య గారికి చోటు దక్కడం మనకు గర్వకారణ మని చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మన పాఠశాలకు అలాగే మన చింతలపాలెం మండలానికి ఇది విశేష గౌరవం.ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి కృషి ఎప్పటికీ నిలిచిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రుణాలు క్రాప్ లోన్, ఎల్‌టి లోన్ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి**

**నేరేడుచర్ల( జనంసాక్షి) :**

దీర్ఘకాలిక రుణాలు క్రాఫ్ లోను,ఎల్,టి లోన్లు,ఖరీఫ్ సీజన్ ఇచ్చుట కొరకు బడ్జెట్ ఉన్నది కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మరో పది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నందున రైతులందరూ క్రాఫ్ లోన్లు,ఎల్టి లోన్లు తీసుకోగలరు సహకార పరపతి సంఘంలో యూరియా సప్లై వచ్చినంత వరకు రైతులకు అందించడం జరుగుతుంది,నేరేడుచర్ల సహకార సంఘంలో యూరియా అలాట్మెంట్ చేయాలని అధికారులు స్పందించి యూరియాను సహకార సంఘానికి వచ్చేలా చూడాలని ప్రభుత్వ అధికారులకు కోరతామని పాలకవర్గ సమావేశంలో తెలిపారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొప్పుల రాంరెడ్డి, డైరెక్టర్లు తాళ్ల రామకృష్ణారెడ్డి, దేవులపల్లి శంకరాచారి, తాళ్ల సురేష్ రెడ్డి, నూకల వెంకట్ రెడ్డి, చందమల్ల వెంకన్న, గోలి సైదులు, శేఖర్ రెడ్డి, సపావత్ భుక్య, సహకార సంఘం సీఈవో శ్రీనివాస్, క్లర్క్ రామచంద్రారెడ్డి, సిబ్బంది వెంకటరెడ్డి, నగేష్, వెంకట్, నరేష్,పాల్గొన్నారు.

## దాసరి శ్రీశైలం యాదవ్ కి ఘన నివాళులు



**మునుగోడు సెప్టెంబర్ 15(జనం సాక్షి):**

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దాసరి శ్రీశైలం యాదవ్ మరణం పార్టీకి తీరని లోటు.కొంపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం యాదవ్ హఠాన్మరణాన్ని పార్టీ కార్యకర్తలు,నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయి కన్నీటి పర్యంతమయ్యారు. సోమవారం రోజున కొంపల్లి గ్రామానికి చేరుకొని శ్రీశైలం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం.ఈ కార్యక్రమంలో పోలగొని సైదులు,బోయపర్తి సురేందర్,డోకూరి వేణుగోపాల్ రెడ్డి,మదనబోయిన పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

సూర్యాపేట మండలంలోని యండ్లపల్లిలో దండి అంతయ్య జ్ఞాపకార్థం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సూర్యాపేట నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్, సెలక్షన్ కు ముఖ్య అతిథిగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే కెరీర్ ఉజ్వలంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దండి రమేష్, ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి , డీసీసీ ఉపాధ్యక్షుడు కుంట్ల వెంకట నాగిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ దాసరి తిరుమల్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల అంజద్ అలీ, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, ఎస్జీఎఫ్ సెక్రటరీ మందాడి కిరణ్, ఎస్ఎంసీ చైర్మన్ తాటిపాముల లక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంచార్జ్ నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 17న జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 17న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జివివి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సాయుధ పోరాటం వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై జరిగే సెమినార్ ను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన పార్టీ,ప్రజాసంఘాల జిల్లా బాధ్యుల సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిజాం నవాబ్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని అన్నారు.వందల సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నవాబ్ పరిపాలన చేశారని అన్నారు.ప్రజలపై వేధింపులు,మహిళలను చిత్ర హింసలకు గురి చేశారని అన్నారు.వెట్టిచాకిరీతో ప్రజలను దోచుకునే వారని పేర్కొన్నారు.రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని తెలిపారు.బీజేపీ చరిత్రను వక్రీకరించవద్దని అన్నారు.దొడ్డి కొమురయ్య అమరత్వంతో హైదరాబాద్ సంస్థానంలో ప్రజలు సాయుధ పోరాటాన్ని ఉధృతం చేశారని అన్నారు.10 లక్షల ఎకరాల భూమి పంచారని, 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.3 వేల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిలిచిందని అన్నారు.ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ సిపిఎం జాతీయ నాయకురాలు బృందాకరత్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నారని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు,వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, దండ వెంకటరెడ్డి, మద్దెల జ్యోతి, మేకనబోయిన శేఖర్, షేక్ జహంగీర్, చిన్నపంగ నరసయ్య, ఉప్పుల రమేష్, గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దేవాలయ పునర్నిర్మానానికి భారీ విరాళం



**పురగిరి క్షత్రియుల మొదటి విడత విరాళం**
**12 లక్షల 50 వేలు**
**కృతజ్ఞతలు తెలిపిన ఆలయ నిర్మాణ చైర్మన్**
**ఎకరానికి మూడు వేల చొప్పున చందా రూపంలో స్వీకరణ**
**విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన పురగిరి క్షత్రియ సంఘం అధ్యక్షులు దుర్గారావు**

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** మండల పరిధిలోని లింగాల గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం కొలువై ఉన్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర, భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి గ్రామస్తులు, భక్తులు,దాతల సహకారాన్ని ఆలయ నిర్మాణ కర్త పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ,ఆలయ చైర్మన్ దాచేపల్లి సుధాకర్ కోరుతుండగా అందులో భాగంగా గ్రామానికి చెందిన పురగిరి క్షత్రియ కులానికి చెందిన పెద్దలు ముందస్తుగా అనుకున్న దాని ప్రకారం ఎకరానికి మూడు వేల రూపాయలు చొప్పున ఆ సంఘం గ్రామ అధ్యక్షులు మల్లెపల్లి దుర్గారావు ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా గ్రామంలో ఇంటింటికి తిరిగి వారికి ఉన్నటువంటి వ్యవసాయ భూముల ఆధారంగా ఎకరానికి మూడు వేల రూపాయలు చొప్పున విరాళాన్ని సేకరించి మొదటి విడుతలో భాగంగా 12 లక్షల 50 వేల రూపాయలను ఆలయ నిర్మాణ కర్త ఇరువంటి సత్యనారాయణ శర్మ, ఆలయ చైర్మన్ దాచేపల్లి సుధాకర్ కు సోమవారం అందించారు. ఈ సందర్భంగా విరాళాన్ని స్వీకరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి దాతలుగా ముందుకు వచ్చి ఇలాంటి చేయూతను అందించడం ఎంతో గర్వకారణమని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అనుకున్న దాని ప్రకారం విరాళాన్ని అందించిన పురగిరి క్షత్రియ కులస్తుల కుటుంబాల అందరికీ ఆ సంఘం అధ్యక్షులు మల్లెపల్లి దుర్గారావు ధన్యవాదాలు తెలిపారు. భక్తులు దాతలు అంతా నగదు, వస్తురూపేనా విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆలయ నిర్మాణ కర్త పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మను పురగిరి క్షత్రియుల ఆధ్వర్యంలో శాలువాను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న,గ్రామపుర ప్రముఖులు దాచేపల్లి అరవింద్,జూకూరి అంజయ్య,జూకూరి గాంధీ, నల్లపు శ్రీనివాస్, నల్లపు వెంకటేశ్వర్లు, మామిడి శ్రీనివాస్, ముదిగొండ లక్ష్మీ నరసయ్య, దాచేపల్లి నాగేష్, నల్లపు రామకృష్ణ, నల్లపు అంజయ్య, దొంగరి కర్ణాకర్, నల్లపు సైదులు, ఇంజమూరి సోమయ్య, దాచేపల్లి జనార్ధన్, సుంకర వీరభద్రయ్య, లొడంగి రవి, సుంకరి నాగభూషణం, బట్టిపల్లి సైదులు, జూకూరి సైదులు, జూకూరి గురవయ్య, సుంకరి గురవయ్య, మామిడి బిక్షం, జుట్టుకొండ సునీల్,మల్లేపల్లి ఉత్తేజ్, మల్లేపల్లి ఏకాన్షి,తదితరులు, పాల్గొన్నారు...

# రైతుల ఉసురు తీసుకుంటున్న సర్కార్

## సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి

**వేములపల్లి సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** సకాలంలో యూరియాను అందించలేక ప్రభుత్వం రైతుల ఉసురు తీసుకుంటుందని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో యూరియా మొదటి విడతగా పంటలకు యూరియాను వేసేటందుకు సమయం దాటిపోయి ఆలస్యం అవుతుండగా దిగుబడులు రావని రైతులకు తెలిసినప్పటికీ చేసేదేంలేక నిస్సహాయ స్థితిలో రైతుల పరిస్థితి ఉందన్నారు. రెండవ విడత యూరియా వేసే పరిస్థితి దాటిపోతున్న మొదటిసారి వేసేటందుకే దిక్కులేని పరిస్థితి నెలకొందని ప్రభుత్వం వ్యవసాయ అధికారుల అంచనాల ప్రకారం ప్రతి గ్రామంలో 90 శాతం భూములకుపైగా సేద్యం చేస్తుండగా అందుకు అవసరమైన యూరియాను అందించడం లో వ్యవసాయ అధికారులు ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందినట్లు ఆయన అన్నారు. గ్రామాలలో అధికార పార్టీ నేతలు ఊరికో కోడి మనిషికో ఈక అన్న చందంగా మండలం మొత్తం పట్టుమని 100 బస్తాలు పంచే పరిస్థితి లేనప్పటికీ. అధికార పార్టీ నాయకులు ఊర్వూరికి యూరియా పంచు తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు న్నారు. వేలాది ఎకరాలలో సాగు చేసిన పంట పొలాలకు మీరిచ్చే 5,10, ఎక్కడ సరిపోతుందని ప్రశ్నించారు. కొండంతలు గోరంతలుగా చూపి కొంత మంది అధికార పార్టీ నాయకులు మేము ఇస్తే తప్ప రైతులకు యూరియా ఇచ్చే నాధుడేలేనట్లు చులకనగా చూడటం తగదన్నారు. అవసరమైన మేరకు అందరికీ యూరియాను అందించడంలో విఫలమైన అధికార పార్టీ నాయకులు కేవలం కాంగ్రెస్ పార్టీ కి చెందినవారికి కాకుండా పార్టీల కతీతంగా నిష్పక్షపాతంగా రైతులందరికీ సరిపడా యూరియాను అందించాలని ఆయన డిమాండ్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోడిరెక్క వెంకన్న, చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, వడ్డగాని సైదులు గౌడ్, బొమ్మగాని ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కురాకుల సైదులు యాదవ్ మృతి పట్ల నివాళి

**హాలియా, సెప్టెంబర్ 15 జనంసాక్షి:** నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన కురాకుల సైదులు యాదవ్ పార్ధీవ దేహానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారావు పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కురాకుల రాములు యాదవ్, బుసిరెడ్డి మట్టా రెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, కురాకుల శ్రీను యాదవ్,వెంకులు యాదవ్, కోటిరెడ్డి,గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి, షేక్ అబ్దుల్ కరీం, పసుపులేటి నితిన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

## భట్టు కెవల్ పంత్



**చిలుకూరు, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామం, అంబేద్కర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పౌండేషన్ ఉపాధ్యక్షులు బట్టు కెవల్ పంత్ మాట్లాడుతూ విద్యతోనే ప్రతి ఒక్కరూ రాణిస్తారని, విద్య నేర్పిన గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదని అన్నారు. కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ, ప్రధానోపాధ్యాయురాలు అందె.భవాని, మీసాల.లింగయ్య, ప్రాథమిక పాఠశాల ఎ.యం.సి మాజీ చైర్మన్ నిదానపు సోమయ్య, ఫౌండేషన్ కోశాధికారి అంజి, కార్యదర్శి బెల్లంకొండ నరేష్, ప్రచార కార్యదర్శి షేక్ మీరా, సభ్యులు బసవయ్య, రాము, విరేంద్ర కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు డి.రామ్మూర్తి, డి.విరబాబు, వి.స్వాతి, యం.శాంతి, తదితరులు, పాల్గొన్నారు.

# గేమ్స్ ప్రారంభిస్తున్న ఎంఈఓ నోముల యాదగిరి

## క్రీడలతో మానసిక ఉల్లాసం- ఎంఈఓ నోముల యాదగిరి



**గుర్రంపోడు సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** క్రీడలతో మానసిక ఉల్లాసం కల్గుతుందని మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఎస్జీఎఫ్ ఎంపిక పోటీలను ప్రారంభించి మాట్లాడారు. అండర్ 14,అండర్-17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ క్రీడల్లో ఎంపికైనా విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 17,18 తేదీలలో నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి. క్రీడలు తిరుమలగిరి సాగర్లో జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ జి, రాగిణి, పీడీలు ఎం.నాగేశ్వర్రావు, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పీఈటీలు శ్రీనివాస్ రెడ్డి, మారయ్య. గుంజ సత్యనారాయణ, దీప్తి, తదితరులు పాల్గొన్నారు,